నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | సెప్టెంబర్ 14 , 2024 | www.navatelangana.com



సీతారాం ఏచూరికి జోహార్లర్పించిన నల్గొండ జిల్లా నేతలు

నవతెలంగాణ-నల్గొండ

అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో మృతిచెందిన సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థీవ దేహాన్ని శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి , నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి సందర్శించి జోహార్లు అర్పించారు. ఏచూరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి మరణం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ మతన్మాద విధానాలతో సమస్యలకు గురవుతున్న భారత ప్రజానీకానికి తీరని లోటన్నారు. కష్టజీవులు, కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, మైనార్టీల సమస్యలపై నికరంగా నిలబడి పోరాడిన ధీరుడు అని కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. వారి మృతికి సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ , నల్గొండ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని తెలియజేశారు. వారి ఆశయ సాధన కోసం యావత్ పార్టీ కృషి చేస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఏచూరి మరణం పార్టీని పూర్తి దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు.

ఏపీఎం విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో పట్టణంలోని ఏపీఎం పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, కోకో విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి తో పాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు ఉన్నారు.

కృషితో లక్ష్యాన్ని సాధించవచ్చు

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కృషితోనే లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. విద్యార్థి దశలో కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాన్ని పొందవచ్చు అని ఆయన విద్యార్థులకు సూచించారు.శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న కనగల్ మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల గ్రౌండ్, ఆట స్థలాన్ని, హాస్టల్ ను, తరగతి గదులను, కిచెన్, టాయిలెట్స్, స్టోర్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ముందుగా పాఠశాల గ్రౌండ్‌లో ఆటలాడుతున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి ఎలాంటి ఆటలాడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ ,సోషల్ సబ్జెక్టుల పై వివిధ రకాల అంశాలపై ప్రశ్నలు,జవాబులు అడిగారు. తెలుగు సబ్జెక్టును విద్యార్థులచే చదివించడమే కాకుండా వాటికి అర్థాలను, వివరాలను అడిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు ఒక్కొక్కరిని లేపి జీవితంలో ఏమి కావాలని అనుకుంటున్నారని అడిగారు. అలాగే జీవితంలో సాధించాలనుకున్న లక్ష్యాలపై అడగగా టీచర్, డాక్టర్, లాయర్, బిజినెస్ మెన్ అవుతామని విద్యార్థులు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కష్టపడి చదువుకోవాలని, ఏదైనా సాధించేందుకు కృషి ఒక్కటే మార్గం అన్న విషయాన్ని మరువద్దని తెలిపారు. చదువుతోపాటు, మానవతా విలువలు సైతం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.హాస్టల్ స్టోర్ రూమ్, కిచెన్‌ను ఆయన తనిఖీ చేసి



సరుకులన్నీ వస్తున్నాయా? శుక్రవారం నాటి మెనూ ఏమిటని ప్రిన్సిపల్ బిక్షమయ్యను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం విద్యార్థులకు మెనూ ప్రకారం చికెన్ ఇస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. డైనింగ్, డార్మెటరీని, బాత్రూంలు పరిశీలించి అన్నిటిని శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రయివేట్ భవనమైనందున టాయిలెట్లకు ఇబ్బందిగా ఉందని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.కలెక్టర్ వెంట మహాత్మ జ్యోతిబాపూలే కనగల్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్, స్పెషల్ ఆఫీసర్ బిక్షమయ్య ఉన్నారు.

సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు



క్లాక్ టవర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం

నవతెలంగాణ- క్లాక్ టవర్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్ జక్కల పుష్ప భవన్ దగ్గర కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదే నరసింహ, శాఖ కార్యదర్శి పాక లింగయ్య నోముల యాదయ్య పాక మల్లయ్య లింగయ్య మేడిశెట్టి నరేష్, సల్వోదు సైదాచారి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్.హషమ్ జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ అన్నారు. శుక్రవారం 42వ వార్డు ఆర్టీసీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు .. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ 42 వ వార్డుఆర్టీసీ కాలనీ శాఖ సభ్యులు , ఐలూజిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య ,కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, ఊట్కూరి మధు, శాఖ సహాయ కార్యదర్శి సునీత, మంజుల,జయశ్రీ, పద్మ, అంతమ్మ, కార్తీక్ ,సుక్మార్, శ్రవణ్. గణేష్, నరేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సీపీఐ(ఎం) దామరచర్ల మండల కమిటీ సంతాపం ప్రకటించింది. ఆయన చిత్రపటానికి



క్లాక్ టవర్

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్, ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, కాజా మొహిద్దిన్, బాల సైదులు, దుర్గయ్య, పిచ్చయ్య, హనుమంతు, కాంతారావు, సైదా ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బీఎం నాయుడు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు మంద రాజు,పాశం గోవర్ధన్ రెడ్డి. ధనుంజయ నాయుడు బాబు వెంకన్న నాగరాజు సోములు క్రాంతి,నిసార్, బాబు, ఎండి గౌసు. అల్తాఫ్ అన్వర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,మల్లం మహేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం జరిపిన సీతారామ్



ఏచూరి సంతాప సభకు వారు హాజరై మాట్లాడారు. ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయడమే నేటి యువత ముందున్న ప్రధాన కర్తవ్యమన్నారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు నెలికంటి నర్సింహా , అరూరి శంభయ్య, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య ,దేశబోయిన నర్సింహా ,సుర్కంటి బుచ్చిరెడ్డి, మామిడి రాములు, పోలగోని సత్తయ్య, చిర్రబోయిన లింగయ్య, అరూరి నరసింహ, దుర్గయ్య, గడ్డం చంద్రా రెడ్డి ,బి ఎస్ పి నాయకులు గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చందూరు : సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల శుక్రవారం సీపీఐ(ఎం) నాయకులు గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కర్నాటి సుధాకర్ మాట్లాడుతూ ఏచూరి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రాములు, కక్కునూరు నగేష్, కర్నటి వెంకటేశం, కర్నాటి యాదయ్య, ముసుకు బుచ్చిరెడ్డి,పెద్దగాని నరసింహ,మొద్దు గాలయ్య, పసుపుల చెన్నయ్య,నల్లవెల్లి బిక్షం,జి విశ్వనాథ చారి, ఖమ్మం అబ్బయ్య, ఖమ్మం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : కమ్యూనిస్టులకు ఏచూరి సీతారాములు



వేములపల్లి

మార్గదర్శి ,దిక్సూచి వంటి వ్యక్తి అని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు రోండి శీను అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఏచూరి ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు ఎక్స్ ఎంపీటీసి చల్లబట్ల చైతన్య, మండల నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, పుట్టల సైదులు, వడ్డగాని సైదులు, అయితగాని విష్ణుమూర్తి, వెంకటేశం ,జోగు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామికశక్తులకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కార్మికవర్గానికి, లౌకికవాదులకు, ప్రజాస్వామ్యవాదులకు, ప్రజాఉద్యమానికి తీవ్ర లోటన్నారు.ఈ సంతాపసభలో మండల కమిటీ సభ్యులు. బిజిలి లింగయ్య, ఓడపల్లి యాదగిరి, నల్ల శీను, మహమ్మద్ షేక్ ఇక్బాల్వాలి ,నల్ల సైదులు పాల్గొన్నారు.



మునుగోడు : సీపీఐ(ఎం)జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి మిర్యాల భరత్ అన్నారు. శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మాజీ సర్పంచ్ సురిగి చలపతి , నవతెలంగాణ రిపోర్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సీపీఐ(ఎం)జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు పూలమాలవేసి, నివాళులర్పించారు .ఆ కార్యక్రమంలోమండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఏచూరి ఆశయసాధన కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు,మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య,చెల్లం ముత్యాలు,మహిళా సంఘం నాయకురాలు దామెర లక్ష్మీ,గిరి విష్ణు,శిరసవాడ ఎల్లయ్య,బోయ పెళ్లి యాదయ్య పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్. అంజయ్య, అనంతుల శంకరయ్య, నాయకులు బ్రహ్మాచారి, తండు వెంకటేశ్వర్లు, నర్సాజి, శ్రీనివాస్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ఏచూరి మరణం దేశానికి, ఉద్యమనికి తీరనిలోటని పేర్కొన్నారు.

నిడమనూరు : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి



సీతారాం ఏచూరి మరణం పట్ల శుక్రవారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ఏచూరి మరణం యావత్ దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని దేశం ఒక మంచి మేధావి కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్ వింజమూరు శివ కొంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజ్, కోమండ్ల ఆంజనేయులు, మారయ్య బొజ్జ యేసు,చంద్రయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆందోళనకు స్పందించిన అధికారులు

- మోడల్ స్కూల్ ను సందర్శించిన ఆర్డీఓ, డీఎస్పీ
- కోళ్ల ఫామ్‌ను తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణ శివారు పెంచికల్‌పహాడ్ లో మోడల్ స్కూల్ సమీపంలో కోళ్ల ఫామ్ ఏర్పాటు చేయడం వల్ల దుర్వాసనతో విద్యార్థులు పాఠశాలలో చదవలేక ,ఉండలేకపోతున్నామని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు స్పందించిన అధికారులు శుక్రవారం మోడల్ స్కూల్ సందర్శించారు. ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, సీఐ నర్సింలు, ఎంపీడీవో నీలిమ పాఠశాలను సందర్శించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను అధికారులకు వివరించారు. పాఠశాల సమీపంలోని కోళ్ల పామ్ వల్ల వచ్చే దుర్వాసనతో అనారోగ్యం పాలై వాంతులు, విరోచనాలు అవుతున్నాయని విద్యార్థులు అధికారులతో వాపోయారు. కోళ్ల ఫారం వల్ల ఎలాంటి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు విద్యార్థులకు హామీ ఇచ్చారు. వారి వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫామ్‌ను తొలగించాలని ఆర్డీఓ, డీఎస్పీకి వినతి

దేవరకొండ మోడల్ స్కూల్ సమీపంలోని కోళ్ల పామ్‌ను తొలగించి, విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని



ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబుకు మోడల్ స్కూల్ ను సందర్శించిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి భూడిగ వెంకటేష్ మాట్లాడుతూ 3 ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్న పరిసరాలలో కోళ్ల పామ్ ఏర్పాటు చేయడం వల్ల దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మోడల్ స్కూల్ తో పాటు కస్తూరిబా పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు దుర్వాసన సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే కోళ్ల పామ్‌ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు రమావతు లక్ష్మణ్ నాయక్, సిద్ధు, విక్రం, మనోహర్ ,అనూష ,శ్రావణి, మంజుల, శ్రీలత, ధనమ్మ, వైస్ ,సోనీ తదితరులు పాల్గొన్నారు.

అర్హతలేని వారు శస్త్ర చికిత్సలు చేస్తే కఠిన చర్యలు

- డీఎంహెచ్ ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవూర



అర్హతలేనివారు రోగులకు శస్త్ర చికిత్సలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆరోగ్య అధికారి పుట్ల శ్రీనివాస్ హెచ్చరించా.శుక్రవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రి పరిసరాలు, పరిశీలించారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశం మాట్లాడారు. ప్రతి జ్వరం డెంగ్యూ కాదని రోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పల్లెదవాఖానాల్లో తేలుకాటు, పాముకాటు మందులతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. కొంతమంది ఆర్ఎంపీ లు, పీఎంపీ లు, బీహెచ్ఎంఎస్ లు, బీఎంఎస్ లు నకిలీ సర్టిఫికెట్లు సంపాదించి నర్సింగ్ హోంలు, సంతాన సాపల్య కేంద్రాలు, ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చలగాట మాడుతున్నారన్నారు. క్వాలీఫై లేనివారు రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు, నిర్వహిస్తున్నారని, తప్పుడు సర్టిఫికెట్ ల తో మెడికల్ షాపులు, ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేసుకొని రోగులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కృష్ణపట్టే ప్రాంతాలైన నాగార్జున సాగర్, దామరచర్ల లో చికెన్ గున్యా,డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆసుత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, మిర్యాలగూడ డివిజన్ అధికారి కేసరవి,సీహెచ్ఓ శ్రీనివాస్,నర్సింగ్ అధికారులు రజిత, నిర్మల, ఝాన్సీ, సీనియర్ అసిస్టెంట్ వసుధ శ్రీ, ఫార్మాసిస్టు రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీకొన్న ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కోదాడ -జడ్చర్ల హైవేపై చిలకమర్రి స్టేజి సమీపంలో జరిగింది. గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం... కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బూరుగు ధనయ్య55),దేవరోని తండాకు చెందిన ఇస్లావత్ పారి(50) గుమ్మడవెల్లి సమీపంలోని సాయి లక్ష్మి రైస్ మిల్లులో ధనయ్య గుమస్తాగా, పారి రోజువారి కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం పీఏపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామ సమీపంలో గల గోడౌన్లో లారీలకు వరి ధాన్యాన్ని లోడ్ చేస్తున్న క్రమంలో కింద పోయిన వరి ధాన్యాన్ని బస్తాలకు నింపి రమ్మని యజమాని పురమాయించడంతో గోడౌన్లో పని ముగించుకొని తిరిగి మల్లేపల్లి కి వెళ్తుండగా బైకు యూటర్న్ తీసుకునే క్రమంలో పెద్దవూర వైపు నుండి కొండమల్లేపల్లి వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనగా పారి అక్కడికక్కడే చనిపోగా, ధనయ ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారని తెలిపారు. మృతదేహాలను పంచనామా నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ గౌడ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి కారణాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బ్రాహ్మణ వెల్లంల జెడ్పీహెచ్ఎస్‌లో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పాఠశాల తనిఖీలలో భాగంగా మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవతరగతి విద్యార్థులతో మమేకమై అభ్యాసన ప్రక్రియను పరిశీలించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులు అత్యధిక జీపీఏ సాధించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ పాటించాలని, నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి. విద్యార్థులు హాజరు శాతం పెంపొందించాలని, నాణ్యమైన విద్యను అందించాలని, సమయపాలన పాటిస్తూ, మంచి బోధన అందించాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి



- మున్సిపల్ చైర్మెన్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తినుబండారాల వీధి వ్యాపారులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తే వినియోగదారులు పెరుగుతారని మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రక్షిత ఆహారం అందించాలనే ఉద్దేశంతో ఫాస్ట్ ఫుడ్, ఇడ్లి గరం బండ్ల, జిలేబి, టిఫిన్, టీ స్టాల్స్ నిర్వాహకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు ప్రజల ముందే ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుంటారని, రుచిగా ఉంటాయని అందుకే ప్రజలు అత్యధికంగా రోడ్డు వెంట చిరుతిండి తింటారని తెలిపారు. అన్ని బాగున్నాయని లైసెన్సు లేకుండా వ్యాపారం చెయడం తగదని లైసెన్సు తీసుకోవాలని కోరారు. వీధి వ్యాపారులు తమ వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు రూ 10 వేల నుండి లక్ష వరకూ రుణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. చెత్తా చెదారం మున్సిపల్ చెత్తా వాహనాల్లో వేయాలని ఆయన కోరారు. దేశ జీడీపీలో 70శాతం వృద్ధిరేటు వీధి వ్యాపారుల వ్యాపారంతేనే ఉందని పట్టణ పేదరిక నిర్మూలన (మెప్మా)ప్రాజెక్టు డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని కోరారు. సమావేశంలో మెప్మా టీఎంసి పి.బక్కయ్య, ఎన్ఎఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రంగా, హైదరాబాద్ అధ్యక్షుడు డీ.వేణు, టీం సూపర్ వైజర్ ప్రసన్న, భరణిలు పాల్గొన్నారు. కౌన్సిలర్లు ఎండీ ఖాదర్ సాదేఖ, చిలుకూరి రమాదేవి శ్యాం, అమృతం దుర్గా సత్యంలు పాల్గొన్నారు.

30న డిగ్రీ 6వ సెమిస్టర్, ఇనిస్టాంట్ పరీక్ష

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఆరవ సెమిస్టర్‌లో కేవలం ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇన్స్టంట్ పరీక్ష ఈ నెల 30న నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ డా .ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంవత్సరం వృథాకాకుండా విద్యార్థులకు ఈ అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కేవలం ఒక్క సబ్జెక్టులో ఫెయిలైన విద్యార్థులు ఈనెల 23 లోపున సంబంధిత కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ -పెద్దవూర

మండలం లోని ఊట్లపెల్లి గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సాయిధ తెలంగాణ రైతాంగ పోరాటయోధుల వారోత్సవాలుఆ పార్టీ మండల కార్యదర్శి దుబ్బరామచంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భీరెడ్డి రంగారెడ్డి,మర్రి నరసయ్య లు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని భూమి భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, భూ పోరాటాలు చేశాని అన్నారు. కూలి రేట్ల పెంపు కొరకు అనేక పోరాటాలు చేసి భూములు పేదలకు పంచి పెట్టిన ఘనత వీరికే దక్కిందని తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా భీరెడ్డి రంగారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు దుబ్బ ఏడుకొండలు,దొంతాల నాగార్జున,సిఐటియు జిల్లా నాయకులు చిలుముల దుర్గయ్య, మండల నాయకులు గజ్జల కృష్ణారెడ్డి, దుబ్బ సీనయ్య, అంజయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

మాజీ ఉపసర్పంచ్ ఎల్గూరి యాదమ్మ మృతి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయిని గూడెం గ్రామంలో మాజీ ఉప్ప సర్పంచ్ ఎల్గూరి యాదమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు మెకనబొయిన శేఖర్,సైదమ్మ కొప్పుల రజిత,మందడి రాంరెడ్డి, నారాయణ వీరారెడ్డి, బ్రమ్మాచారి, కామళ్ళ లింగయ్య ,నల్లమేకల అంజయ్య తదితరులు ఉన్నారు.

'అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం'

నవతెలంగాణ-కోదాడటౌన్



అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అక్రమ అరెస్టులకు నిరసనగా నాయకులతో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులను ఎటువంటి సమాచారం లేకుండా నిన్న రాత్రి నుంచి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించి ఇబ్బందులకు గురి చేశారని రాత్రంతా దోమలతో తిండి తిప్పలు లేకుండా గడిపామని గుండె జబ్బులతో బాధపడుతున్నామని చెప్పిన వినకుండా పోలీసులు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించారని పోలీసుల తీరును వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ,కర్ల సుందర్ బాబు,పిట్టల భాగ్యమ్మ, చలిగంటి వెంకట్,అబ్బు,అభిధర్ నాయుడు, దొంగరి శ్రీను, నిస్సార్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు



నవతెలంగాణ-చివ్వెంల

సీతారాం ఏచూరి మరణం భారత దేశానికి, సీపీఐ(ఎం) కి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... .విద్యార్థి నాయకుడిగా ప్రారంభిం చినప్పటి నుంచి ఆయన ఎల్లప్పుడూ అణగారిన, సామాన్య ప్రజల గొంతుగా ఉండేందుకు కృషి చేశారన్నారు. ప్రజాసేవ, దేశం పట్ల ఆయన చూపిన నిబద్ధత ఎల్లప్పుడూ గుర్తుండి పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బచ్చలకూరి రాంచరణ్, మాజీ ఎంపీపీ ఇట్టమళ్ళ ఏసోబు, బొప్పాని సులేమాను, గోపాల దాస్ శ్రీరాములు, స్టాలిన్, ఏసు, నవీన్, దుర్గయ్య, రాంబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీతారాం ఏచూరి మరణంతో ఒక అరుణతార నేలరాలినట్టుగా వామపక్ష ఉద్యమం ముఖ్యంగా ప్రజాతంత్ర లౌకిక శక్తులకు ఏచూరి మరణం తీవ్రమైన లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పేర్కొన్నారు. శుక్రవారంమండల కేంద్రంలో సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని నష్టమని ఒక మేధావిని ఈ దేశం కోల్పోయిందని ఆ నష్టం పూడ్చలేనిదని చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు గ్రహీత అని సీతారాం తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పోరాడారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనే వారికి నిజమైన జోహార్లు అర్పించిన వారం అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, బందెల అబ్రహం, చారి, వనం సోమయ్య, మూల సత్తయ్య, తిపిరాల సోమయ్య, రాములు, చిత్తలూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలకేంద్రంలో సీపీఐ(ఎం) అఖిల భారత జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. సందర్భంగా జరిగిన సంతాప సభకు ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు కొదమగుండ్ల నగేష్ ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు మాట్లాడారు.



తిరుమలగిరి...

ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు . ఈ సంతాప సభలో టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు సిపిఎం నాయకులు కుంకు తిరుపతయ్య, నీల రామ్మూర్తి, కట్ట మధు, మామిడి నాగ సైదులు, ఆనెగంటి మీనయ్య, ఎడ్ల సైదులు, శ్రీను, అల్వాల శ్రీధర్ , మచ్చ సోమయ్య ,బి శ్రీను, సైదులు, సీపీఐ నాయకులు చిలకరాజు శ్రీను, ఉదర వెంకన్న, పరికె భరత్ ,వివేక్ ,జయంత్, నక్క వెంకటేష్, సిపిఎం నాయకులు గుర్రం ఏసు, దిద్దగుంట్ల అమరారెడ్డి, కోటయ్య, జొన్నలగడ్డ వెంకన్న ,తాడోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్ : మండలం నెమ్మికల్ గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట్ రెడ్డి ,మండల కార్యదర్శి అవిరె అప్పయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, దండా శ్రీనివాస్ రెడ్డి, యాతాకుల వెంకన్న, గుండు లింగయ్య, బెల్లంకొండ చక్రయ ,కనకమ్మ రాచకొండ సైదులు, ఎరుకల నాగరాజు ,విజయ్, ము లకలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్...

మండలంలోని ఏపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అవిరె అప్పయ్య ,మండల కమిటీ సభ్యులు నూకలగిరి ప్రసాద్ రెడ్డి, సానబోయిన ఉపేందర్, నరసయ్య, మల్లయ్య , నాగరాజు ,శ్రీశైలం, మహేష్, లింగయ్య ,పాల్గొన్నారు.

నూతనకల్ : సిపిఐఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని సిపిఐ ఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ అనంతుల రాఘవులు ఆ పార్టీ నాయకులు ఉప్పుల వెంకన్న బత్తుల తిరుమలేష్ జటంగి లింగయ్య ఇరుగు రమేష్ బత్తుల రవి మూరగుండ్ల ఈదయ్య తొట్ల రాములు బిక్కి రాములు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల పలువురు నాయకులు మండలకేంద్రంలో నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీర పాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కల సురేందర్ అడ్వకేట్ సిర్పంగి నరసింహా అడ్వకేట్ శతకోటి వెంకన్న, ప్రజారాజ్యమండలి రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శి ఆనంద్, కట్టా నరసింహ,బూర్గుల ప్రభాకర్ పడిశాల వీరయ్య ,వేల్పుల ,వెంకన్న, తదితరులు ఉన్నారు.

మండలంలోని జాజిరెడ్డిగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో. గ్రామ కార్యదర్శి చిన్నబోయిన వీరయ్య, సిగ పిచ్చయ్య, అంజయ్య, సిగ వెంకన్న, రవికుమార్, సిగరవి, పడిమరి రవి, శేఖర్, కొమ్ము విజయ్ కుమార్, శ్రీనివాస్, గంగయ్య, లింగయ్య, చంద్రయ్య, తాటికొండ రవీందర్, గణేష్, చింతల్



అర్వపల్లి....

రాములు, సూరి యాదగిరి, దేవరకొండ బాలయ్య, రింగు శ్రీరాములు, సిగ శ్రీకాంత్, వినయ్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు శిగా వెంకన్న కొప్పోజు సరోజ నిమ్మనగోటి అబ్బులు సంపతి వెంకన్న శిగ రవి పనసభద్రయ్య జమడగుంట్ల కృష్ణయ్య కొప్పోజు యాదగిరి కనుకు నరసయ్య కొమ్ము విజయ్ మచ్చ నరసయ్య పైడిమర్రి శేఖర్ రామావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా ముద్దుబిడ్డ మర్రిపెల్లి వెంకయ్య

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



తన జీవితాంతం నికార్సైన కమ్యూనిస్టు యోధుడిగా మర్రిపెల్లి వెంకయ్య జీవించారని ఎర్రజెండా ముద్దుబిడ్డ మరిపెల్లి వెంకయ్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో మరిపల్లి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు. చదువు లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని, కార్యకర్తలను కాపాడడంలో వెంకయ్య చూపిన తెగువ మరువలేనిది అన్నారు. గ్రామంలో దొరలు, భూస్వాములు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని అన్నారు. తన పెద్ద బిడ్డకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పేరు తన కుమారుడికి కమ్యూనిస్టు యోధుడు కొండపల్లి సీతారాములు పేర్లు పెట్టాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ బొప్పని పద్మ, పార్టీ సీనియర్ నాయకుల గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, జంపాల స్వరాజ్యం, గుర్రం గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీద రాములు, వెన్న వెంకటరెడ్డి, జయమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మద్దిరాల మండలం జి కొత్తపల్లి గ్రామ సీపీఐ(ఎం) శాఖ మహాసభ సీపీఐ(ఎం) శాఖ సభ్యులు వల్లపు మల్లయ్య అధ్యక్షతన కొత్తపల్లిలో జరిగింది. మహాసభల సందర్భంగా సీపీఐ(ఎం) జెండాను సీనియర్ నాయకులు వెంపటి మల్లయ్య ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథి హాజరైన నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తు పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారాధత్తం చేస్తుందని అన్నారు. కార్మికుల రైతుల హక్కులను కాలరాస్తూ ప్రైవేటు శక్తులకు పోతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ సభ్యులందరు కలిసి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా రామ్మూర్తిని మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, గ్రామశాఖ నాయకులు బ్రహ్మచారి, వీరయ్య, ఎల్లయ్య, రాములు, యేసు, మన్నెమ్మ, మంజుల, ప్రేమలత, వెంకటమ్మ వీరయ్య, పాల్గొన్నారు.

భారీ వర్షాలతో జిల్లాలో అపార నష్టం

- రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన నష్టం పై ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం రూపొందించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కోదాడ మున్సిపాల్టీలో వరదలతో యర్రమళ్ళ వెంకటేశ్వర్లు, నాగం మురళి కృష్ణ మరణించినారని వారి కుటుంబ సభ్యులకి ప్రభుత్వం తరుపున ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేసినట్టు తెలిపారు. పశు సంవర్ధన శాఖ ద్వారా 4 ఎద్దులు, 20 గేదెలు, 3 ఆవులు, 22 గొర్రెలు,మేకలు , 105 కోళ్ళ మరణించాయని వాటికి నష్ట పరిహారం కింద 13.085 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని తెలిపారు.హౌజింగ్ శాఖ ద్వారా వరదల వల్ల పూర్తిగా 7 కచ్చా ఇండ్లు కూలాయని, 2 పక్కా ఇండ్లు, 2 కచ్చా ఇండ్లు దెబ్బతిన్నాయన్ని,28 ఇండ్లు పై కప్పులు గోడలు కూలయని,4910 ఇండ్లు పార్శికంగా దెబ్బతిన్నాయన్ని ఇంటికి రూ.16500 చొప్పున 8.16 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందని కలెక్టర్ అన్నారు.మత్స్య శాఖ ద్వారా 3 చెరువులలో 71 టన్నుల చేపలు అలాగే 31 పడవలు వరదలో కొట్టుకోనిపోయాయని వాటికి 1.13 కోట్ల రూపాయల నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందని అన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా జిల్లాలో 33శాతం కన్నా ఎక్కువ పంట నష్టం 9068.72 హెక్టార్ల లో 14.43 కోట్ల రూపాయల పంట నష్టం అంచనా వేయటం జరిగిందని అన్నారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 126 రోడ్ల తాత్కాలిక మారమ్మతులకు 7.21 కోట్లు 61 కల్వర్ట్ లు,బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తు చేయుటకు 36.6 లక్షల రూపాయల నష్టం అంచనా వేయటం జరిగిందన్నారు.రోడ్లు అండ్ భవనాల శాఖ ద్వారా రాష్ట్ర రోడ్లు 231.90 కి మి రోడ్లు దెబ్బ తిన్నాయని మారమ్మతులకి 1.39 కోట్ల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని, గ్రామీణ రోడ్లు 7.10 కి మి దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మతులు చేయుటకు 4.26 లక్షలతో అంచనా వేయటం జరిగిందని 14 కల్వర్ట్ లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మత్తులు చేయుటకు 8.4 లక్షలతో అంచనాలు వేయటం జరిగిందన్నారు. మున్సిపాల్టీ లలో 19.58 కి మీల రోడ్లు, 12 కల్వర్ట్ లు బ్రిడ్జిలు దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మతు చేయుటకు 6.32 కోట్లతో అంచనా వేశారని అన్నారు. విద్యుత్ శాఖ ద్వారా 4461 కరెంట్ స్తంభాలకు గాను 2.23 కోట్లు, 140 కి మీ కండక్టర్ తీగకు 70 లక్షలు, 414 ట్రాన్సపార్మర్స్ మరమ్మతులు చేసేందుకు1.80 కోట్లతో అంచనా వేసినట్టు తెలిపారు. విద్యా శాఖ ద్వారా వరదలతో 4 ప్రాథమిక పాఠశాలలు,1 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,2 కె జి బి వి పాఠశాలలు, 1 యం ఆర్ సి భవనం, 1 సోషల్ వెల్ఫేర్ హాస్టల్, 4 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ దెబ్బ తిన్నాయని వాటికి మరమ్మతులు చేయుటకు 95.40 లక్షల రూపాయలతో అంచనా వేసినట్లు తెలిపారు.నీటిపారుదల శాఖ ద్వారా జిల్లాలో 40 మైనర్ ఇరిగేషన్ స్కీమ్ లు, 13 మేజర్ ఇరిగేషన్ స్కీమ్ లు దెబ్బ తిన్నాయని వాటికి మరమ్మత్తులు చేపట్టుటకు 24.30 కోట్ల రూపాయలతో అంచనా వేశారన్నారు. మిషన్ భగీరథతాగు నీరు సరఫరా పథకం కింద 16 ప్రదేశాలలో 2420 మీటర్ల పైప్ లైన్లు మరమ్మతు చేసేందుకు 1.00 కోట్ల రూపాయలు , 2 ప్రదేశాలలో 5 మోటార్లు మరమ్మత్తు చేసేందుకు14.5 లక్షల రూపాయలు అలాగే మున్సిపాల్టిలలో 1765 పైప్ లైన్లు దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మత్తు చేసేందుకు 26.27 లక్షలు అంచనా వేసినట్టు తెలిపారు.

ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



పేద ప్రజల కోసం సీతారాం ఏచూరి అందించిన సహకారం మరువలేనిదని, ఆయన మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. సీతారాం ఏచూరి తాను చనిపోయేంతవరకు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి తన తుది శ్వాస విడిచే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీలో పని చేశారన్నారు. రాజకీయాల్లో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి దేశాన్ని ప్రభావితం చేసే నాయకుడిగా నిలిచారన్నారు. వారు చనిపోయినా వారి ఆశయాలు చనిపోలేదని వారి ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేస్తారని వారన్నారు వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేయడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు జుట్టు కొండ బసవయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ సూర్య నారాయణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని, దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, శాఖ కార్యదర్శి లు సిహెచ్ భీమయ్య, జి మరియన్న, గంట నాగరాజు, ఎన్ పాపాచారి, భూ చక్రం వెంకన్న, ఇడుపుల రమేష్ పాల్గొన్నారు.

పాలకీడు: మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమాలకు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆయన మరణం తీరని నష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తో పాటు మాజీ జెడ్పిటిసి ముష్యం నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేస్, మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి, సిపిఎం మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, అర్లపూడి వీరభద్రం, ఎర్రెడ్ల మల్లారెడ్డి, నన్నెపం గా రమేష్, నాయకులు ఒంగాల వెంకటరెడ్డి, పరిగి కృష్ణ, మాతంగి విశాఖ, సిఐటియు నాయకులు వేముల రామయ్య, రజక సంఘం నాయకులు పొదిల సైదులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని తక్షణమే విడుదల చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

సాగర్ నీటిని తక్షణమే విడుదల చేసి ఎండుతున్న పంట పొలాలను కాపాడాలని చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ సురేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అతివృష్టి వలన పంట పొలాలు ఆగమైపోగా తెగిన నాగార్జునసాగర్ ఎడమ కాలవగండ్లను వెంటనే పూడ్చి రైతన్నకి సాగునీటిని వెంటనే అందించాలని రైతులు పంట పొలాల పులకలు తిరగక కొన్నిచోట్ల వేసిన నాట్లు ఎండిపోతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగ వ్యవహరిస్తుందన్నారు. నీటిని విడుదల చేయకపోతే టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్లగూడెం మాజీ సర్పంచ్ సాగర్ల రామ నరసయ్య చిలుకూరు సొసైటీ డైరెక్టర్లు కస్తూరి సైదులు రాంబాబు, సైదులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ నెల 16వ గణేష్ నిమజ్జనం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువుదగ్గర నిమజ్జనం ఏర్పాట్లను ఆఫీసర్స్‌తో మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు తిరుమలగిరి తహాసీల్దార్ షేక్ జాన్ మొహమ్మద్, సీనియర్ అసిస్టెంట్ కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

వృత్తిని గౌరవించి బాధ్యతగా ఉండాలి

- ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
- కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయి : డీఎస్పీ రవి

నవతెలంగాణ-సూర్యాపేట



ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథమని డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలని డీఎస్పీ రవి అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ లో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలని, డ్రైవర్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిబంధనల మేరకు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలన్నారు. రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించవొద్దని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరదాకు ఆటోలు నడిపే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థినిలను తీసుకెళ్లే వారు విద్యార్థినులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కొత్త చట్టాలలో రోడ్డు ప్రమాదాలను తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నారని పేర్కొన్నారు.ప్రమాదం జరిగితే క్షతగాత్రులను అక్కడే వదిలేయకుండా తక్షణం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. సమాజంలో నష్టం కలిగించే గంజాయి, గుట్కా, ఇతర నిషేధిత వస్తువులు, నకిలీ సరుకులు రవాణా చేయవొద్దని వివరించారు. సూర్యాపేట ఆటో డ్రైవర్లు మంచి పేరు తెచ్చుకుని ఆదర్శంగా ఉండాలన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారు పాటలతో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ యసై సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఉండాలి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు మాద్గుల నవీన్ కుమార్



నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన తప్పనిసరిగా ఉండాలని అడితి అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రటరీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాద్గుల నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద రైతులు, ప్రజలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం మూలంగా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వినాయకుని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని దామన్న నిండునూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని నవీన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు.

అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య

- రాష్ట్ర అడ్మిషన్ చైర్మెన్ ధర్మా నాయక్

నవతెలంగాణ-సూర్యాపేట



అందరికీ అందు బాటులో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ తెలంగాణ రాష్ట్ర అడ్మిషన్ చైర్మెన్ ధర్మా నాయక్ అన్నారు. అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కౌన్సిలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ విశ్వవిద్యాలయం ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సుధారాణి, ఆధ్వర్యంలో అడ్మిషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు అతి తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు సెప్టెంబర్ 30 వరకు డిగ్రీ పీజీ లలో అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అడ్మిషన్లు సాధించుటలో మీడియా శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రెడ్యా నాయక్, హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి సునీత ,ఆర్థిక శాఖ కందిబండ ఉపేందర్, జాక్టో ప్రసాద్, స్టాఫ్ శాస్త్రి, కవిత, మధు, ఉపేందర్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ మరణం బాధాకరం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

షేక్ హుస్సేన్ మరణం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని లింగాల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ శుక్రవారం మరణించగా వారి మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రన్నపంగ కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి రణపంగ బుచ్చిరాములు, షేక్ మహబూబాబాద్, షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయాలి: ఎంపీడీఓ

నవతెలంగాణ-మునగాల

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలో ఎమైనా అభ్యంతరా లేకుంటే తెలియజేయాలని ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్ తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీ మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఓటర్ లిస్టును వుంచి విలేకరులతో మాట్లాడారు. మండల స్థాయిలో రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు యువకులు బిఎల్ఓ చర్చించి పరిశీలించాలన్నారు. ఈ నెల14 నుండి 21వర కు మండల పరిషత్ కార్యాలయంలో అభ్యంతరాలు దరఖాస్తు రూపంలో పూర్తి సాక్షాదారాలతో అందజేయ వల్సిందిగా కోరారు. ఏమైనా అ భ్యంతరాలుంటే చర్చించి జిల్లా ఎ న్నికల అధికారికి సమర్పించి ఈ నెల 26 పరిష్కరిస్తామని చెప్పా రు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సం ఘం నోటిఫికేషన్ అనుసరించి గ్రామ పంచాయతీ రెండవ సాధా రణ ఎ న్నికల కొరకు ఓటర్ల జాబి తాలో అభ్యంతరాలను పరిశీలిం చనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ



నవతెలంగాణ-వలిగొండ

మండలంలోని గొల్లెపల్లి నెమలి కాలువ గ్రామాల ప్రాథమిక పాఠశాలలకు దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ 2 లక్షల19 వేల842 విలువగల నోట్బుక్స్ స్కూల్ బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ శాండిల్స్ ను పంచాయతీ కార్యదర్శులు అను శ్రీను చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అరుణ నాగరాజు మాట్లాడుతూ దివిస్ లేబరేటరీ లిమిటెడ్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పంచాయతీల వారీగా ఓటర్ జాబితా విడుదల

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామపంచాయతీల వారీగా ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్ని కల కమిషన్ ఆదేశాల మేరకు ఈ రోజు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని, గ్రామ పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లో జాబితాలను ప్రదర్శించడం జరిగిందని, ఓటరు ముసాయిదా జాబితాపై రేపు 14వ తేదీ నుంచి 21 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 26వ తేదీన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాల సవరణపై ఈనెల 18 తేదీన జిల్లాస్థాయిలో, 19 తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటుచేసి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని, 28వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

ఏచూరి మరణం.. కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

- జిల్లా వ్యాప్తంగా.. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమాలు



భువనగిరి అర్బన్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుఅని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నాయకులు గద్దె నరసింహ అన్నారు. శుక్రవారం సీతారాం ఏచూరి సంతాప సభను పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్లో నిర్వహించి మాట్లాడారు. పీడిత ప్రజల వర్గాలకై నిరంతరం పనిచేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, కల్లూరు నాగమణి, కొత్త లలిత, పాలడుగు రవి, రాంబాబు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

ఉపాధి హామీ పథకం రూపకల్పన చేసి గ్రామీణ పేదలందరికీ అండగా నిలిచిన పోరాటయోధుడు ఏచూరి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. శుక్రవారం దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవన్లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థి దశ నుండే అనేక పోరాటాలు నిర్వహించి దేశంలో రాజకీయంపై పట్టు సాధించిన గొప్ప నాయకుడు అని అన్నారు. కార్మిక, కర్షక హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. మతోన్మాదాన్ని ఎండగాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు

యాదగిరిగుట్ట: సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రజా ఉద్యమానికి తీరనిలోటు అని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు


యాదగిరిగుట్ట.

మంగ నర్సింహులు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన సంతాప సభను నిర్వహించి మాట్లాడారు. అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో ఆయన భాగస్వాములై సమసమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి నాయకులు ఎస్కే లతీఫ్ ఎస్ కే షరీఫ్ ఈశ్వర్ రెడ్డి నల్ల మల్లయ్య పిఎస్ లింగం తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: సీతారాం ఏచూరి మరణంతో ఒక గొప్ప మేథావిని భారతదేశం కోల్పోయిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోకారం తుర్కపల్లి, వర్కట్పల్లి గ్రామాల్లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి వేరువేరుగా నివాళులు అర్పించి మాట్లాడారు. భారతదేశంలో ప్రజా సమస్యలపై పోరాడే ఒక పోరాట నాయకున్ని అదేవిధంగా భారత దేశ సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితుల్ని అర్థం చేసుకొని ప్రజల పక్షాన నిలిచి పాలకవర్గాల మెడలు వంచే ఒక గొప్ప మేధావిని దేశం కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కార్యదర్శులు కవిడే సురేష్, వెల్మకన్నె బాలరాజు, మెట్టు రవీందర్ రెడ్డి నాయకులు సిర్పంగి శ్రీరాములు,పలుసం స్వామి,సల్ల ఐలయ్య, పబ్బు నారాయణ, నారీ రామస్వామి, గూడూరు బుచ్చిరెడ్డి, రాధారపు మల్లేశం, తుమ్మల సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, చేగురి నరసింహ,నారి జంగయ్య, ముంత స్వామి,తుమ్మల వెంకట్ రెడ్డి, చేర్క వెంకటేశం, దేశపాక రవి, మాద్గుల వెంకటేశం,ఆకుల మరయ్య, దేశపాక బాబు,రొండి మల్లేశం, పబ్బు యాదయ్య, కనకయ్య పాల్గొన్నారు.

భుదాన్‌పోచంపల్లి:

సీతారాం ఏచూరి మృతికి సీపీఐ(ఎం) పోచంపల్లి పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణకార్యదర్శి బాల నరసింహ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు బుచ్చిరెడ్డి జ్యోతి మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి లాలయ్య బిక్షపతి పట్టణ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి రాంరెడ్డి లక్ష్మయ్య జగన్ శాఖ కార్యదర్శిలు మల్లారెడ్డి జంగారెడ్డి నాయకులు కంచర్ల అశోకు బిక్షపతి వడ్డేపల్లి యాదగిరి వీరారెడ్డి


సంస్థాన్ నారాయణపురం

మల్లేష్ యుద్ధం రెడ్డి గురు బిక్షపతి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం:

సీతారాం ఏచూరి అకాల మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు దోనూరు నర్సిరెడ్డి, బచ్చనిగొని గాలయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరీ విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు. శ్రీనివాసాచారి,సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు కురుమిద్ద శ్రీనివాసు, చిలువేరు అంజయ్య, రుద్ర రాములు,సిపిఎం నాయకులు చింతకాయల నరసింహ, కర్నాల భిక్షం, చాడ నరసింహ, సుక్క గాలయ్య, గుంటోజు సుదర్శన్ చారి,తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, బొడ్డుపల్లి లాలయ్య,చిలువేరు గాలయ్య,జగన్,అశోక్,తుమ్మల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపాకలో ఏచూరి సంతాప సభ..

ఏచూరి మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటని నాయకులు అన్నారు. శుక్రవారం పుట్టపాక గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొంతగాని పెద్దలు టౌన్ కార్యదర్శి పిట్ట రాములు పంకర్ల యాదయ్య కొంగరి మారయ్య కర్నాటి రామచంద్రం మర్రి మల్లారెడ్డి కేసిరెడ్డి యాదవ రెడ్డి నడికుడి నరసింహ బోయిన మల్లేష్ సిపిఎం పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

గుండాల:

విప్లవ వీరుని నిర్జీవ శరీరం సైతం ప్రజా శ్రేయస్సు కొరకు అంకితం అవ్వడం గర్వకారణం అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. గురువారం రాత్రి సీతారాం ఏచూరి చిత్ర పటానికి మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,ఎండీ ఖలీల్,మల్లెబోయిన బాలయ్య,పోతరబోయిన అంజయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్

చౌటుప్పల్:

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శుక్రవారం దండ అరుణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా మాట్లాడారు. ప్రపంచ కమ్యూనిస్టు మేధావిని కోల్పోయామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల ధర్మయ్య, గోశిక స్వామి, చీకూరి ఈదయ్య, బత్తుల దాసు, పర్నె ధర్మారెడ్డి, ఎర్ర ఊషయ్య, నెల్లికంటి నర్సింహా, కలకుంట్ల శివ, మొగుదాల రాములు, తొర్పునూరి మల్లేశ్, బాతరాజు దశరథ, చింతకింది పాండు, సిలివేరు జంగయ్య, గంజి రామచంద్రం, జాజుల బిక్షపతి, గుణమోని స్వామి, లింగస్వామి, గుర్రం నర్సింహా, అయిలయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టులకు, ప్రజలకు తీరని లోటు అని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పల్లెర్ల, కూరెళ్ళ గ్రామాలలో పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య అఖిలపక్ష నాయకులు భాషబోయిన పాపయ్య, ఉప్పల నరసింహ, కూరెళ్ల రమేష్‌లు ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, వి గోపాల్ రెడ్డి, భాషబోయిన రాములు, బుగ్గయ్య, చెరుకు మల్లేష్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు


వలిగొండ రూరల్

రాధారపు మల్లేశం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిలు రాచమల్ల సత్తయ్య, గులబోయిన స్వామి తుమ్మల గూడెం యాదయ్య నాయకులు రామ్ రెడ్డి, యాదిరెడ్డి, హైమద్ స్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామరం: సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరనిలోటని ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దేశెట్టి సత్యనారాయణ, కెంసారం బిక్షపతి, ముక్కెర్ల పున్నమ్మ, ముక్కెర్ల బాల నరసింహ, భారతం బోదాసు, నరసమ్మ, లక్ష్మి వెంకటేష్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్: మండలం కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడారు. సీతారాం ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గుడెపు ఎల్లయ్య, బండి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేటాయించిన స్థలంలోనే ఇండ్లు నిర్మించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య కాలనీలో ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన లబ్ధిదారులు రానున్న రెండు నెలల్లో మీకు కేటాయించిన స్థలంలోనే లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ బి, శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు కేటాయించిన స్థలాలు ఖాళీ స్థలాలుగా ఉండడం వల్ల చెత్తాచెదారం చేరడం వల్ల చుట్టు ప్రక్కన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడడం జరుగుతుందనీ సుందరయ్య కాలనీలో సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మాణం పనులు ప్రారంభమవుతున్నాయని. మీకు కేటాయించిన ప్లాట్లను ఇంటి నిర్మాణము చేసుకొనట్లయితే మీ యొక్క పట్టాలను రద్దుచేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇట్టి ప్లాట్లను కేటాయించే విధముగా తీర్మానం చేయడం జరుగుతుందని. మీకు కేటాయించిన ప్లాట్లలో ఇంటి నిర్మాణం చేసుకోగలరని కోరారు. 12 వార్డ్ లలో కూడా మురుగు కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

కక్కిరేణిలో గురుపూజోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో శుక్రవారం బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామంలోని అంగన్వాడి టీచర్లను ఒకే వేదికపై గురు పూజోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువులందరినీ సత్కరించారు. ఈ సందర్భంగా బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్క ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పుచున్న ఉపాధ్యాయులను పూజించడానికే మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజునే ఈ గురుపూజోత్సవ దినముగా నిర్ణయించడం అయింది అన్నారు. . ఎంఈఓ వి.శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అజ్ఞానం నుండి విజ్ఞానాన్ని అందించడంలో నిరంతరం శ్రమిస్తూ సమసమాజ నిర్మాతలను తయారు చేయడంలో కీలక పాత్ర గురువులదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం డి.స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఉపేందర్ జి, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ఆర్గనైజర్ వేముల సైదులు, మిర్యాల రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, గోపాల్ రెడ్డి, రాజన్ బాబు, భద్రయ్య, అంగన్వాడీ టీచర్లు ఉమా, సుధ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

'మన యాసలోనే.. మన బతుకు'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మన యాసలోనే.. మన బతుకు, మన భాషలోనే మన సంస్కృతి ఉన్నదని మన తెలంగాణ భాషను యాసను రక్షించుకోవాలని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఆ పాఠశాలలో కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ గారు మాట్లాడుతూ కాళోజీ సమాజ గొడవని తన గొడవగా భావించి నా గొడవ అనే పేరుతో కవిత్వాన్ని రాసి ప్రజా కవిగా గుర్తింపు పొందాడని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, పద్య పఠనం కథాకథనంలో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు కే మనోహర్ బి. వీరాచారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సునీత, సహజీవన్, వెంకన్న రామ్మూర్తి, మంజుల సుమని, అచ్చిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ దొంగతనం

నవతెలంగాణ-బొమ్మలరామారం

పగలు లేదు రాత్రి లేదు విచ్చలవిడిగా రెచ్చిపోతున్న దొంగలు నిన్న రోడ్డు పక్కన నిలిపిన లారీల నుంచి డీజిల్ దొంగతనం ఈరోజు కేబుల్ వైర్ రేపు ఏమవుతుందో అని రైతులు గుబులు చెందుతున్నారు.. వివరాల్లోకి వెళ్తే బొమ్మలరామారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కూకట్ల మల్లేష్, మర్యాల నుండి చీకటిమామిడి వెళ్లే రహదారి పక్కన ఉన్నటువంటి బావి వద్ద వ్యవసాయ పనులు చేస్తారు.ఉదయం 10 గంటలకు సమయంలో బావి వద్ద రైతు లేనిది చూసి గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి కేబుల్ వైర్ కోసుకొని వెళ్తుండగా చుట్టుపక్కల ఉన్న రైతులు పెద్దగా కేకలు వేయడంతో బైక్ పై మర్యాల గ్రామం వైపు వెళ్లాడని రైతులు చెప్పారు. ఆ గ్రామంలో సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయకపోవడంతో దొంగను గుర్తించలేకపోయారు.పగలే మాకు రక్షణ లేకపోవడంతో రాత్రి సమయంలో ఎలా రక్షణ ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపడుతున్న ఎస్సై శ్రీశైలం

ఎమ్మెల్యేలపై దాడి అప్రజాస్వామికం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాంతిభద్రతల పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడిని మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు పరామర్శించి, దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నము కేసు నమోదు చేయాలని సిపి ఆఫీస్ ముందు శాంతియుతంగా ధర్నా చేయగా వారిని అక్రమంగా అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్ తరలించడానికి ఖండిస్తున్నామన్నారు. వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, కొలుపుల హరినాథ్, మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, కోఆప్షన్స్ సభ్యులు ఎండీ రియాజ్, జిల్లా నాయకులు పట్టణ రైతు అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, భరత్, నాగరాజు, ఫయాజ్, మాధవ్, బిక్షపతి, రవి, మధుసూదన్ టింకు ఉన్నట్లు చెప్పారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షునిగా మధుసూదన్

నవతెలంగాణ-ఆలేరుటౌను

పీఆర్‌టీయూ టీఎస్ ఆలేరు మండల శాఖ అధ్యక్షునిగా గడసంతుల మధుసూదన్ శుక్రవారం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నారెడ్డి దశమంత రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా మాదాని జోసెఫ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ ,మహిళా ఉపాధ్యక్షురాలుగా కె ఉషారాణి, మహిళా కార్యదర్శిగా వి రాణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా కల్పించాలి'

నవతెలంగాణ-మోటకొండూర్



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారంజిల్లా కేంద్రంలో రహదారి బంగ్లా లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వారాలకు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జి.శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి రమేష్ పాల్గొన్నారు.

గౌడ సంఘం అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గౌడ సంఘం భవన అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పది లక్షల రూపాయలు గౌడ సంఘం నిర్మాణానికి విరాళంగా ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ చింతకింది కాటంరాజుగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు బొంగు జంగయ్య, మునుకుంట్ల సత్యనారాయణ, తొర్పునూరి బాబు, ఉష్కాగుల రమేశ్, ఉడుగు మల్లేశ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, వరగంటి మహేందర్, తొర్పునూరి శ్రీను, రాజపేట అశోక్, చెరుకు లింగస్వామి, బొడిగె బాలకృష్ణ, రాజపేట అశోక్, వర్కాల పాండు, రవిగౌడ్, ఉష్కాగుల శ్రీశైలం, బొంగు రమేశ్, ఉడుగు ఇస్తారి, వరగంటి బోవయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, ఉష్కాగుల వెంకటయ్య, తొర్పునూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్




బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను అరెస్టులకు నిరసనగా కౌశిక్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్ నగరానికి వెళుతున్న భువనగిరి బీఆర్ఎస్ పార్టీ నాయకులను శుక్రవారం అరెస్టు చేశారు. వీరిని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కాజా అజిముద్దీన్, కడారి వినోద్, బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖాజం, యూత్ అధ్యక్షులు పెంట నితీష్, షేక్ మెజార్ పాషా (బబ్లు), సిరిపంగ సుభాష్, అజయ్‌లు ఉన్నారు.

బొమ్మలరామరం: బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టుకు నిరసనగా పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బాల్ నర్సయ్య మాట్లాడారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కార్యకర్తలపై దాడులకు దిగడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఉపేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు కట్ట శ్రీకాంత్, బోనకుర మల్లేష్, భాను, బండి మహేష్ గౌడ్, శ్రీనివాస్, పాపయ్య పాల్గొన్నారు.

మోత్కూర్: హరీష్ రావు పిలుపుమేరకు హైదరాబాద్ తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం హౌస్ అరెస్ట్ చేసి మోత్కూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హౌస్‌అరెస్టు అయినా వారిలో బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ నాయకులు మర్రి అనిల్ కుమార్ దాసరి తిరుమలేష్ కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి కూరేళ్ల పరమేష్ బందెల శ్రీను కూరెళ్ళ రమేష్ పురుగుల మల్లయ్య చుక్క అశోక్ జంగ శివ అన్నందాసు సాగర్ దేవరపల్లి నర్సిరెడ్డి తదితరులు వున్నారు.

రూ.75 వేల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన జజ్జూరి భవానీ నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన 75వేల రూపాయల ఎల్ఓసీని శుక్రవారం భవానీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్‌పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, బొడిగె బాలకృష్ణగౌడ్, బొబ్బిళ్ల మురళి, చెరుకు లింగస్వామి, వెంకటేష్, ఎజాజ్ పాషా, ఎమ్‌డి.అమర్ పాల్గొన్నారు.

నార్మాక్స్ కాంగ్రెస్ కైవసం

- పాల ఉత్పత్తిదారుల చైర్మెన్‌లకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డెయిరీ నర్మల్ పాలక వర్గం ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు. మొత్తం 8 మంది పోటి పడగా 6 గురు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ మదర్ డెయిరీ వద్ద ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల ఉత్పత్తిదారుల చైర్మెన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన అభ్యర్థుల్లో గెలిచిన ఆరుగురు డైరెక్టర్లు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు బత్తుల నరేందర్, రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్యలు ఉన్నారు. గెలిచిన డైరెక్టర్లతో పాటు ప్రస్తుతం ఉన్న డైరెక్టర్‌లలో మెజార్టి సభ్యులు కాంగ్రెస్‌కు చెందిన వారే కావడంతో గుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతనంగా డైరెక్టర్‌గా ఎన్నికైన తుర్కపల్లి మండలం వెలుపల్లికి చెందిన గుడిపాటి మదుసూదన్‌రెడ్డి నూతన నార్మాక్స్ చైర్మెన్‌గా ఎన్నిక కావడం లాంఛనమే. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నల్లగొండ-రంగారెడ్డి మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మెన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు, మండల, పట్టణ, మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలి

- ఎంజీయూ రిజిస్టర్ అల్వాల రవి



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

విద్యార్థులంతా కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్ అల్వాల రవి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల స్వాగత వేడుకలను స్థానిక ఏఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల రవి, కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక క్రీడల్లో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని తెలిపారు. కళాశాలలో సోదర భావాన్ని, స్నేహ పూర్వక భావాన్ని పెంపొందించాలని, ర్యాగింగ్ అనే భూతంతో వేధింపులకు గురి చేయకుండా ఉండాలని తెలియజేశారు. డిగ్రీ తోనే ఆగిపోకుండా ఉన్నత స్థాయి చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించే క్రీడలు మరియు జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో జాగృతి విద్యార్థులు ఎంపిక అవుతున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థుల ఆట,పాటలు, మిమిక్రీ, నాటికలు, సాంప్రదాయక వేషాధారణ, విద్యార్థుల డాన్సులు ఇంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సింగన బోయిన మల్లేశం, కళాశాల చైర్మన్ బాలకృష్ణారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ మణిపాల్ రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు శ్రీధర్, బాలేశ్వర్, ఎమ్మారెడ్డి, వెంకటరమణ, బసవరాజు, సుధా కిషోర్, వేణు రెడ్డి, వెంకటేష్, ఉపేందర్, సాయిరాం, జ్యోతి, శ్రావణి, శిరీష, శైలేష్ పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాను తెలంగాణ మలి ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చాలని యువజన సంఘాల నాయకులు సేవర్తి మధు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నేత బాలకృష్ణారెడ్డి అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చడం కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకారం అందించగలరని కోరారు జిల్లాకేంద్రంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ చెక్కులు అందజేసిన వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన కొండ భిక్షమమ్మ, రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన పెరుమాల ధనలక్ష్మి ఇరువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2. 50 లక్షల ఎల్ఓసి కాపీలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన చల్ల వీరయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

మొబైల్ ఫోన్ అప్పగింత



నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల పోలీస్ స్టేషన్ లో ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ శుక్రవారం బాధితులకు ఎస్ ఐ వీరబాబు అందజేశారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద అడిశర్ల పల్లి మండలం మాధా పురం గ్రామానికి చెందిన రమావత్ అఖిల్ గతకొద్ది రోజుల క్రితం రెడ్ మీ సెల్ఫోన్‌ను పెద్దవూర బాలుర గిరిజన హాస్టల్లో పోగొట్టుకున్నారు.ఈ విషయం పై స్థానిక పెద్దవూర పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి మొబైల్ ఫోన్ ను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితునికి పోలీస్ స్టేషన్ లో అందజేశారు. మొబైల్ తిరిగి తన చేతికి వచ్చినందుకు సిఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని , ఎస్సైకి బాధితుడు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణలో విధ్వంసకాండ సృష్టిస్తున్న కాంగ్రెస్

- ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులపై దాడులు చేస్తే ప్రజలు సహించరు
- దాడులు ఆపకుంటే ప్రజల నుంచి చీత్కారం తప్పదు
- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిలో తెలంగాణాను దేశానికి ఆదర్శం చేసి అగ్రస్థానం నిలిపితే నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి మరిచి విధ్వంసకాండ సృష్టిస్తూ అట్టడుగు స్థానానికి తీసుకెలుతుందని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్లో గెలిచిన అరికెపుడి గాంధీ కాంగ్రెస్లోకి పోతే కాంగ్రెస్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చైర్మన్ను చేసి నేడు మా పార్టీలో లేడు బీఆర్ఎస్లోనే ఉన్నాడని బూటకపు మాటలు మాట్లాడుతున్నారన్నారని విమర్శించారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్న రేవంత్రెడ్డి ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులపై దాడులు చేయడం తగదన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణాను ఎంతో ప్రశాంతంగా ఉంచారని పేర్కొన్నారు. మొన్న ఖమ్మంలో వరదలకు గురైన బాధితులను పరామర్శించేందుకు బీఆర్ఎస్



మాజీ మంత్రులు హరీష్రావు జగదీశ్రెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలు వెళితే వారిపై దాడులు చేసి రౌడీ రాజకీయాన్ని చూపించారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయంపై దాడులు చేయించడం, తుంగతుర్తిలో ప్రజా సమస్యలపై ధర్నాలు చేస్తున్న నాయకులపై దాడులు చేయడం ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు ఆడుతున్న నాటకాలని ప్రజలకు కళ్ళకు కట్టొచ్చినట్లుగా అర్థమైందన్నారు. ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఒక వేళ అమలు చేసిన అది సగం సగం మాత్రమే అమలు చేశారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని కౌశిరెడ్డి ఇంటిని ముట్టడించి ఆయనను బయటకు వెళ్ళనీయకుండా నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. అరికెపుడి గాంధీ కౌశిరెడ్డి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులున్నారనే సోయి లేకుండా రాళ్ళతో, కోడిగుడ్లతో దాడులు చేసి తెలంగాణ సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనను రాక్షస పాలన, రౌడీ పాలనగా ప్రజలు గుర్తించారని ఈ దాడులు బీఆర్ఎస్పైన జరిగే దాడులు కాదని ప్రతిపక్షాలపై జరిగే దాడులన్నారు. చేతగాని హామీలు ఇచ్చి హామీలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ నాయకులు ఏం తప్పు చేశారని పోలీసులు అరెస్టు చేస్తున్నారో చెప్పాలి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటూ ప్రశాంతమైన పాలన అందించారని మంత్రులు టిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్షాలను కలుపుకొని పోయామన్నారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పోలీసులను అడ్డం పెట్టుకొని దుర్మార్గాలు చేస్తూ బిఆర్ఎస్ లక్ష్యంగా దాడులు చేస్తున్నారని ఇలాంటి దాడులు జరిగితే తెలంగాణ ప్రజానీక చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రశాంతముగా ఉన్న తెలంగాణను ప్రశాంతంగానే ఉంచాలని రౌడీ రాజకీయాలకు స్వస్తి పలకాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలపై దాడులు ఆపాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, కౌన్సిలర్ ఎస్.కె.తాహేర్పాషా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆకుల లవకుశ, బత్తుల జాని తదితరులు పాల్గొన్నారు.

26నుండి మిషన్ భగీరథ కార్మికుల నిరవధిక సమ్మె

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- క్లాక్ టవర్



మిషన్ భగీరథ కాంటాక్ట్ కార్మికుల 8నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఈ నెల 26 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం పానగల్లులోని మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు కు సమ్మె నోటీసు అందజశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీటి శుద్ధి కేంద్రాల దగ్గర ఉన్న సబ్ స్టేషన్ల నిర్వహణ కాంట్రాక్టర్ ఎస్.కె ఎలక్ట్రిషన్ కాంట్రాక్టర్ ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారపాకపనేజ గతంలో నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా, రక్షణ పరికరాలు టార్చిలైట్, బూట్లు, గ్లౌజులు, కల్పించడం లేదని అన్నారు .ప్రమాదకరమైన సబ్ స్టేషన్ల పని చేస్తున్న కార్మికులకు కనీస రక్షణ పరికరాలు కల్పించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. నీటి శుద్ధి కేంద్రాలలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లు నీటి సరఫరా చేస్తున్న లైన్మెన్ లకు మూడు ,నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని ఆరోపించారు. అంతకుముందు ఎస్ ఈ, ఇంజనీర్ అధికారులు, కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నాయకుల మధ్య జాయింట్ మీటింగ్ జరిగి ఈనెల 25 నాటికి 8నెలల పెండింగ్ వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా రక్షణ పరికరాలు కల్పించడానికి అంగీకరించారు.. ఒప్పందం అతిక్రమిస్తే 26 నుండి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు కుడుతాల సైదులు ,ఉయ్యాల మురళి ,బత్తుల వెంకటేశం, హతిరామ్ వెంకటేష్, అరుణ్ కుమార్, సురేష్ నిమ్మలగోటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రకటన

- 21లోగా అభ్యంతరాలు తెలపాలి ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు ఉమ్మడి మండలంలోని 31 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నోటీసు బోర్డులపై ఓటర్ల జాబితా వార్డుల వారిగా ప్రకటించడం జరిగిందని, జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 21వ తేది లోగా తెలియజేయాలని శుక్రవారం ఎంపీడీవో యల్.చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేశారు.

పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తక్షణమే సంక్షేమ శాఖల పెండింగ్ బకాయాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం బిసి సంక్షేమ శాఖ అధికారి రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కల్పించటం లేదని ఆరోపించారు. అనేక మంది విద్యార్థులు హాస్టళ్లలో ఇబ్బందులు పడుతూ ప్రాణాలు సైతం కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. పక్కాభవనాలను నిర్మించే విధంగా తక్షణమే ప్రభుత్వం చొరవ చూపాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకుని పోరాటం చేస్తామని హెచ్చరించారు.

17 నుండి భారత ఆహార సంస్థలో స్వచ్ఛతయే సేవ కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత ప్రభుత్వ ఆహార, వినియోగ దారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు, భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతయే సేవ కార్యక్రమం నిర్వహించబడుతుందని సంస్థ ఇన్‌చార్జి డివిజనల్ మేనేజర్ హీరా సింగ్ రావత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛ భారత్ స్పూర్తిని ప్రతిబింబించేలా ఉద్యోగులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ, సంస్థ కార్యాలయాలు, డిపోలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం, స్వచ్ఛత పరుగు, సఫాయి కార్మికులను గౌరవించడం వంటి కార్యక్రమాలు చేపడతామని ఎర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ



నవతెలంగాణ-కట్టంగూర్

సెప్టెంబర్ 13 మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన సమయంలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల కల్పిస్తున్న వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట పాఠశాల ఎస్ఓ నీలాంబరి, సిబ్బంది ఉన్నారు.

శోభయాత్రలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలి

నవతెలంగాణ-నూతనకల్

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బందికి నిమజ్జనం పట్ల అవగాహన కల్పించారు. నిమజ్జన సమయంలో ప్రజలు స్నేహపూర్వకంగా భక్తిశ్రద్ధలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ,పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆగవు: బీఆర్ఎస్

నవతెలంగాణ-చండూరు

హైదరాబాదుకు తరలి వెళ్లే నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడం అరెస్టులతో ఉద్యమాలు ఆగవు అని బీఆర్ఎస్ మండల నాయకులు తెలిపారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపుమేరకు గట్టుప్పల్ మండల కేంద్రంలో నిరసన తెలుపుతుండగా వారిని పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఇడం కైలాసం,మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య మాట్లాడుతూ. రాష్ట్రం లో రావణ (రేవంత్) పాలన నడుస్తుందని, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అన్నారు. ఎమ్మెల్యే లకు రక్షణ ఇవ్వడం ప్రభుత్వానికి చేతకావడం లేదని, ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించి డానికి వెళ్లిన ఎంఎల్ఏ లపై నిన్న హైదరాబాద్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడులు, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేస్తామంటే ఎంఎల్ఏ లను నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనాలని అన్నారు. అరెస్టయిన వారిలో బిఆర్ ఎస్ నాయకులు భీమగాని యాదయ్య, మదగాని వెంకటేష్ గౌడ్, మదగాని రామశంకర్, జూలూరి పురుషోత్తం, బి పి ఎల్ గౌడ్, కట్ట స్వామి, మలిగే మల్లేష్, ఈశ్వరప్ప, వావిళ్ళ వెంకటేశం, బరిగేలా లింగయ్య ఉన్నారు.

డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల

- నేటి నుంచి 21 వరకు అభ్యంతరాల స్వీకరణ
- 28న ఓటర్ల తుది జాబితా విడుదలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-భువనగిరి



అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల జాబితా ప్రకారమే పంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నారు. వారం రోజుల ముందుగానే డాఫ్ట్ విడుదల చేయాల్సి ఉండగా.. వివిధ కారణాలతో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌ను వాయిదా వేసింది. దీంతో శుక్రవారం డ్రాఫ్ట్ విడుదల చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తయారు చేసిన ఓటర్ల జాబితా ప్రకారం పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను వార్డుల వారీగా సిద్ధం చేశారు. 426 గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేసి ఆయా గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డుల్లో అతికించారు.డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈ నెల 14నుంచి 21 వరకు పంచాయతీ కార్యాలయాల్లో అభ్యంతరాలు స్వీకరించడానికి సిబ్బందిని అందుబాటులో ఉండనున్నారు. 26న డీపీవో వాటిని పరిష్కరిస్తారు. ఆ తరువాత తుది జాబితాను పూర్తిచేసి 28న ప్రకటిస్తారు. ముసాయిదా ఫోటో ఓటరు జాబితాపై ఈనెల 18న జిల్లా స్థాయిలో జిల్లా ఎన్నికల అథారిటీ, 19న మండల స్థాయిలో ఎంపీడీవో ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 5,20,297 ఓట్లలో పురుషఓటర్లు 2,59,167 ఉండగా, మహిళా ఓటర్లు 2,61,127, ఇతరులు 3 ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టల్ సుపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల వ్యతిరేక విధానాలను విడనాడాలని, 8వ కేంద్ర పే కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని వైద్య సౌకర్యాలలో కోత విధింపును నిరసిస్తూ ఆరోగ్య పథకాలను మెరుగు పరచాలని తదితర పెండింగ్ లో వున్న డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణాల పరిపూర్ణా చారి, టాప్రా జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్,జిల్లా కోశాధికారి యండి.అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వాడపల్లి రమేష్, డివిజన్ కార్యదర్శి గుండాల బిక్షమయ్య, టి.కౌసల్య ఎ.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్

నవతెలంగాణ-నేరేడుచర్ల

అంగన్వాడి కేంద్రాల్లోని సేవలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో జరిగిన జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ,కిశోర బాలలకు ప్రతి నెల గ్రోత్ తీస్తున్నారని, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్ల సేవలను కొనియాడారు. ఐసిడి ఎస్ హుజూర్నగర్ ప్రాజెక్ట్ ఇన్చార్జి పి రేవతి మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతి అంగన్వాడీ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శిశువు జన్మించిన తర్వాత తల్లిపాల ప్రాముఖ్యతను ఆరు నెలల తర్వాత బిడ్డకు ఇవ్వవలసిన అదనపు ఆహారంపై తగు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి నాగిని ఏపిఎం నాగేందర్ సీనియర్ అసిస్టెంట్ విజయ, రాజేష్ మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు పైపైకి

నవతెలంగాణ-మునగాల

వర్షాకాలంలో కూడా కూరగాయలో ధరలు మండిపోతూనే ఉన్నాయి. ఏ రకం కూరగాయలైనా అరవై రూపాయలకు పైగానే ధరలు పలుకుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయల వ్యాపారస్తులు ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సీజనల్‌గా వ్యాపారాలు నిర్వహించకుండా ఏడాది పొడవునా ఒకె రకమైన ధరలు అమలు చేస్తున్నారు. వర్షాకాలంలో కూరగాయల ధరలు సహజంగా తగ్గుతూ వేసవి కాలంలో పెరుగు తుంటాయి. అయితే వ్యాపారులు అలాంటి ఏమి పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అన్ని కాలాల్లోను ధరలను తగ్గించకుండా గంపగుత్తాగా దోచుకోవడం అలవాటుగా మారింది. దీంతో వినియోగదారులకు కూరగాయల కొనుగోలు భారంగా మారింది. పావుకిలో రూ.15 నుంచి రూ.20 వరకు అమ్ముతుండటంతో ప్రజలకు కొనలేని పరిస్థితి దాపురించింది. కిలో పచ్చిమిర్చి రూ.60, గోకరకాయలు, బీరకాయలు రూ.80, బెండకాయలు, దొండకాయలు, దోసకాయ కాకరకాయ రూ.60, టమాట రూ.40. ప్రస్తుతం కిలో చికెన్ 175 మాత్రమే వుంది. ప్రస్తుతం గ్రామాల్లో కోతుల బెడద అధికం కావటంతో ఇంటిలో సాగు చేసిన కూరగాయలు కోతుల పాలౌతున్నాయి. దీంతో కూరగాయల తోటల పట్ల ప్రజలకు ఆశక్తి తగ్గిపోయింది.

ఉషశ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉషశ్రీ ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్న తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 2011 లో కళాశాల స్థాపించి ప్రతి సంవత్సరం అత్యుత్తమ మార్కులు సాధిస్తున్న ఏకైక కళాశాల ఉషశ్రీ అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నెలుట్ల రాజు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు మండలంలో అత్యుత్తమ ఫలితాలతో ఒక తిరుగులేని శక్తిగా ఉషశ్రీ కళాశాల పేరొందుతుందన్నారు. అధ్యాపకులు ప్రభాకర్, శ్రీనివాస్ మాట్లాడుతూ మంచి హోదా, గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమన్నారు. అనంతరం ఇంటర్ మొదటి ,ద్వితీయ ,విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్,శ్రీనివాస్, సీమ,తిలక్ , తదితరులు పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్ ధర్నా

- ఐఎఫ్‌టీయూ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్



4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల, 3 నేర చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు గనులు, రైల్వే, ఎల్ఐసి, టెలికాం, బీఎస్ఎన్ఎల్ తదితర వాటన్నింటిని ప్రైవేట్ పరం చేయకుండా, అమ్మివేయడాన్ని తక్షణమే ఆపాలని సెప్టెంబర్ 30న ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించనున్న చలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ మాట్లాడారు. అనంతరం ఐఎఫ్‌టియుల జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు,ఆటో డ్రైవర్ లు ఓరుగంటి మైసయ్య,దార భాస్కర్, తమ్మడి రమేష్,వరిమడ్ల శ్రీనివాస్, ఎలగందుల సిద్దులు, పుర్మ భాస్కర్, ఇక్కిరి సిద్దులు, ముద్దేపాక శ్రీను, పంజాల మురళి,ఎం. డీ.గౌస్, కుర్రి మార్కండేయ, నర్మేట వెంకటేష్, మామిడాల భానుచందర్, ముద్దేపాక నరేష్, మెతుకు శ్రీదర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని చలకుర్తి గ్రామానికి చెందిన మాసిన కరుణాకర్ రెడ్డి కి ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 45 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోదాల నారాయణ రెడ్డి, నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సైదిరెడ్డి,సల్ల హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

దుస్తులు బహూకరణ

నవతెలంగాణ,-పెద్దవూర

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలం లోని బట్టుగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద గ్రామానికి చెందిన గాలి లింగారెడ్డి, పవిత్ర దంపతులు ఆయన తల్లి వెంకటమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోగణేశుని భక్తులకు 45 వేల రూపాయల విలువైన 90 మంది మహిళలకు చీరలు,100 మందిపురుషులకు లాల్చీలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి,కూన్ రెడ్డి రామాంజి రెడ్డి,రేణుక, సత్యనారాయణ రెడ్డి,గుంటక కృష్ణారెడ్డి, నక్కల శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొంగరాల జానయ్య, మహేందర్, వెంకటేశ్వర్లు, మల్లేష్,అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో భర్తమృతి, భార్యకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పెద్దవూర



రోడ్డు ప్రమాదంలోభర్త మృతి చెందాగా భార్యకు తీవ గాయాలైన సంఘట న శుక్రవారం పెదవూర మండలం చోటు చేసుకుంది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామానికి చెందిన చెన్నబోయిన వెంకటేశ్వర్లు (35) తన భార్య ప్రేమలతతో కలిసి ఆసుపత్రి పని నిమిత్తం నెల్లికల్ నుండి మోటార్ సైకిల్ పై వెళు న్నారు. పెద్దవూర లోని తుమ్మచెట్టు ఎక్స్ రోడ్ దగ్గర తన అత్తయ్యను తీసుకుపోవడానికి గాను సమ్మక్క సారక్క మీదుగా తుమ్మ చెట్టు వైపు వస్తున్నారు. బెట్టలతండా సమీపంలోని కరెంట్ సబ్‌స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మహేంద్ర జీపు మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్ పై ఉన్న వెంకటేశ్వర్లుకి, ఆతని భార్య ప్రేమలత కి తీవ్ర రక్త గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్ లో మొదట నాగార్జునసాగర్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా వెంకటేశ్వర్లు మృతి చెందారు.మృతుడు వెంకటేశ్వర్లు పెద్దవూర మండలం పరివేదులలోని సబ్ స్టేషన్ లో జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్నాడు అతనికి భార్య ఇద్దరు అమ్మాయిలు ,అబ్బాయి కలరు. మృతుని తమ్ముడు రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



ఎన్ఎస్ఎస్ జాతీయ సాహస శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజియూ జాతీయ సాహస శిబిరానికి వివిధ అంశాలలో ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో లో అక్టోబర్ 22నుండి31 . వరకు ధర్మశాల లో నిర్వహించే జాతీయ సాహస శిబిరానికి-2024 కు ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీలను ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన వారికి ఫిజికల్ ఫిట్నెస్, భాషా పరిజ్ఞానం, కమ్యూనికేషన్స్ స్కిల్స్, సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి 10 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవ చేసేందుకు ఎన్ ఎస్ ఎస్ చక్కటి వేదిక అన్నారు ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఓ ఎస్ డి టు విసి ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఓ లు స్రవంతి, హరిత, జ్యోతి, మేనేశ్వరి షేక్ సుల్తానా, ఆనంద్, వీరస్వామి, రవి, శేఖర్ ఎన్ఎస్ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

కోఠి మహిళ యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం పట్ల హర్షం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి లోని మహిళా యూనివర్సిటీ ని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా ప్రకటించడం పట్ల ఐలమ్మ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్, తెలంగాణ ఉద్యమకారుడు పగిళ్ళ సందీప్ రజక ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నిరంకుశత్వంపై దేశముఖ్ లకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ ప్రేరణతో ముందు నడిచి తెలంగాణ ప్రజల తెగువను యావత్తు ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఐలమ్మ దన్నారు.ఐలమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం లో సముచిత స్థానం కల్పిస్తూ ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

చదువు తోపాటు క్రీడాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-నిడమనూరు



విద్యార్థులు చదువు తోపాటు క్రీడాలోనూ రాణించాలని మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ ఎస్ఐ గోపాల్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల దేహ దారుడ్యాం పెరగడం తోపాటు ఆటోగ్యవంతగా ఉండొచ్చని తెలిపారు. ఆటల పోటిల్లో గెలుపు ఓటములు సహజమాని అందరు ఐక్యమాత్యాంగా పోటిల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో రణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి లావూరి వెంకన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతమ్ మండల మెడికల్ ఆఫిసర్ రఫీ ఎస్ జిఎఫ్ జిల్లా సెక్రెటరీ వెంకట రామిరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు లచ్చయ్య షరీఫ్ నాగమణి పాల్గొన్నారు.

రైతు బంధు.. బందైనట్టేనా ?

- రైతు భరోసా అందేది ఎప్పుడో
- వానాకాలం సీజన్‌కు అందని పెట్టుబడి సాయం
- ఇంకా నిర్ణయం తీసుకోని ప్రభుత్వం
- మండలంలో 9,500 మందికి పైగా రైతుల ఎదురుచూపు

నవతెలంగాణ-చింతలపాలెం



తెలంగాణ రాష్ట్రంలో ఇక రైతుబంధు బంద్ అయినట్లేనా ? అంటే కొందరు ప్రభుత్వ పెద్దలు నిజమే అంటున్న సంకేతాలు ఇస్తున్నారు. ఎందుకంటే వర్షాకాలం సీజన్ ముగియడానికి ఇక కొద్ది రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన సమయంలో ప్రభుత్వం సర్వే ఎప్పుడు పూర్తి చేయాలి? ఎప్పుడు రైతుబంధు నిధులు విడుదల చేయాలి? గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందా ? లేదా అనేది సందిగ్ధంలో పడింది. గుట్టలకు, చెట్లకు, పుట్టలకు, రోడ్లకు, ఇటుక బట్టీల స్థలాలకు, వెంచర్లకు రైతుబంధు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బును వృథా చేసిందని గతంలో కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు రైతుబంధును పూర్తిస్థాయిలో అమలు చేసింది. రైతుబంధులో మార్పులు చేయాలని ప్రస్తుత ప్రభుత్వం యత్నించినా దీనిపై నేటికీ ఎలాంటి ప్రకటన లేదు. ఫలితంగా రైతుబంధు అమలులో అనుమానాలు నెలకొన్నాయి. రైతుబంధును ప్రభుత్వం రైతుభరోసా పేరుతో మండల స్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకుంది. ప్రస్తుతం ఆ ఫైల్‌ను ప్రభుత్వం అటకెక్కించింది. అభిప్రాయాలను తీసుకున్న తరువాత అసెంబ్లీలో చర్చ పెట్టి అమలు చేస్తామని చెప్పినా, తీరా అసెంబ్లీలో చర్చను సైతం పక్కన పెట్టింది. ఇంతలో రుణమాఫీపై దృష్టిసారించి ప్రభుత్వం రైతుభరోసాను పట్టించుకోకపోవడంతో రైతులకు పెట్టుబడి సాయం అందకుండా పోయింది. రుణమాఫీ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండానే ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని ప్రతిపక్షాలు విమర్శించాయి. ప్రభుత్వం అధికారుల నుంచి నివేదికలు తీసుకొని రైతులకు భరోసా కల్పించకపోవడం ఎంత వరకు సమంజసమని పలు రైతు సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు.

మండలంలో 9,500 మంది రైతులు ఎదురుచూపు

మండలంలో సుమారు 9,500 మందికిపైగా రైతులు ఉన్నారు. అందులో 17 వేల 495 ఎకరాల వరకు ఉంది. ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడులకు రైతులకు భరోసా కల్పించకపోవడంతో వారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వానకాలం సీజన్ ముగియవస్తున్నా, నేటికీ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేకపోయింది. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావొస్తున్నా రైతుభరోసాపై అతీగతి లేదు. రైతుభరోసా అమలుకు ముందుకు వెళ్లాలంటే ఎన్ని ఎకరాలు ఇవ్వాలనే దానిపై కటాఫ్ ప్రకటించాల్సి ఉంది. అప్పటి ప్రభుత్వం భూమి ఎంత ఉన్నా ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఎంత వరకు తగ్గించాలి? ఎన్ని ఎకరాలకు ఇవ్వాలనేది తేల్చలేని పరిస్థితుల్లో ప్రభుత్వం డైలమాలో ఉన్నట్టు సమాచారం.

అభిప్రాయాలు ఓ వైపు.. నిధుల భారం మరో వైపు

ప్రభుత్వం సేకరిస్తున్న అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. కొంతమంది 10ఎకరాల వరకు రైతుభరోసా కల్పించాలని, మరికొంత మంది 15ఎకరాల వరకు, ఇంకొందరు 5ఎకరాల వరకు ఇవ్వాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే భూమి ఎంత ఉన్నా గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఇవ్వాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధును అమలు చేసింది. అప్పట్లో మండలంలో దాదాపు ప్రతీ సీజన్‌లో రూ. 8.75 కోట్లకు పైగా రైతుబంధు వచ్చేది. ప్రస్తుతం 9500 మందికి పైగా రైతులకు గతంలో మాదిరిగా అమలు చేస్తే ఎకరాకు రూ.7500 చొప్పున ఏటా రెండు సీజన్లలో రూ.15వేలు చెల్లిస్తే ప్రభుత్వంపై మరింత భారం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతుభరోసాపై ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేక నాన్చుడు ధోరణిని అవలంభిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యాసంగికైనా అందేనా ?

వానాకాలం సీజన్ ముగుస్తున్నా రైతుభరోసాపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కనీసం వచ్చే యాసంగి నాటికైనా పెట్టుబడి సాయం అందిస్తారా ? అనే సందిగ్ధం ఏర్పడింది. ఈ ఖరీఫ్‌లో భారీ వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోయారు. రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఎకరాకు రూ.2,500 అంటే మొత్తం రూ.7,500 ఇస్తామని ప్రకటించడంతో ఎంతో ఆశపడిన రైతులు ప్రభుత్వ నిర్ణయం ప్రకటించకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. అసలు ఈ రెండు సీజన్లలో రైతుభరోసాపై నిర్ణయం జరుగుతుందా ? లేక వాయిదా వేస్తారా? అనే అనుమానాలు రైతుల్లో ఉన్నాయి. వాస్తవానికి అయితే ఈ వానాకాలం లో జూన్ నెలాఖరులో రైతుభరోసా రావల్సి ఉంది. అయితే రెండు నెలలుపైగా గడిచినా నేటికీ నిర్ణయం తీసుకోలేదు.

రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సుందర మౌలేస్వర రెడ్డి



ప్రస్తుత వానాకాలంలో వర్షాలు ఆలస్యంగా కురవడం, తర్వాత కొన్ని రోజులకు అధిక వర్షాల కురవడంతో రైతులు పంట నష్టపోయారని ఇప్పుడిప్పుడే మెట్టపంటల్లో ప్రధానమైన పత్తి, మిరప చేలు జీవం పోసుకున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడుల అవసరం పెరిగింది. చేతిలో డబ్బు లేక రైతులు అప్పులు చేస్తున్నారు. ఎకర పత్తి కి రైతులు రూ.40 నుండి 50 వేల చొప్పున, మిరప కి 40 నుండి 60 వేలు, వరి సాగుకు 25 వేలు చొప్పున పెట్టుబడులు పెట్టారు. ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీకి డబ్బు తెచ్చిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఎకరాకు రూ.2,500 అంటే మొత్తం రూ.7,500 ఇస్తామని ప్రకటించడంతో ఎంతో ఆశపడిన రైతులు ప్రభుత్వ నిర్ణయం ప్రకటించకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. అసలు ఈ రెండు సీజన్లలో రైతుభరోసాపై నిర్ణయం జరుగుతుందా? లేక వాయిదా వేస్తారా? అనే అనుమానాలు రైతుల్లో ఉన్నాయి. కాబట్టి కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బంధు.. బంద్ అయినట్టె: బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీనివాస్ యాదవ్



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బంధు బందు అయినట్టు కనిపిస్తోంది వానకాలం సీజన్ ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, యాసంగి సీజన్ రాబోతున్నా ఇంకా రైతులకు రైతు బంధు తీసి రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ 15 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలలు గడుస్తున్నా ఇంకా వానాకాలం సీజన్ రైతు భరోసా రైతులకు ఇవ్వలేదు.రుణమాఫీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

మార్గదర్శకాలు ఇంకా రాలేదు వచ్చిన వెంటనే అమలు: మండల వ్యవసాయ అధికారి శశాంక్



రైతుభరోసాపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాలేదు. విధివిధానాలు రూపొందించి విడుదల చేసిన అనంతరం రైతాంగానికి పెట్టుబడి సాయం అందుతుంది. రైతుభరోసాపై ప్రభుత్వం రైతుల నుంచి అభిప్రాయాలు కూడా సేకరించింది. వీటిన్నంటిని పరిగణనలోకి తీసుకొని రైతుభరోసాను అమలు చేస్తుంది. ఎకరాకు రూ.7,500 ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా త్వరలో ఉత్తర్వులు రానున్నాయి.

జైలు నిర్బంధాలను ఎదుర్కొన్న మర్రిపెల్లి వెంకయ్య జీవితం ఆదర్శం



పుట్టింది పేద కులం. పట్టింది ఎర్ర జెండా.. ధైర్య సాహసాలు ఆయన ఆయుధం.. ఆయనను చూసిన శత్రువు గ్రామంలో గడగడలాడేది మంగలి వెంకులు పేరు చెప్తే శత్రువులకు గుబులు పుట్టేది ఆయన చిన్న వయసులో జైలు జీవితాన్ని గడిపి కడవరకు ఎర్రజెండా నీడలో పయనించిన వీరుడు మందార పువ్వు వంటి మా మరి పల్లి వెంకయ్య ఎర్రజెండా పోరుగడ్డ.. పురిటి గడ్డైన చీదెళ్ల గ్రామంలో పేద కుటుంబంలో పుట్టి వీర తెలంగాణ విప్లవ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని చిన్ననాడే పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడు మరిపెల్లి వెంకయ్య సూర్యాపేట తాలూకా పెన్పహాడ్ మండలం చీదెళ్ళ గ్రామంలో 1940లో నారాయణ భద్రమ్మ కు జన్మించిన మర్రిపల్లి వెంకయ్య నాడు ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితుడై తన వృత్తిని. వ్యవసాయాన్ని వదులుకొని పేద ప్రజల కోసం మేదరమట్ల సీతారామయ్య ఉప్పల మట్టయ్య అనుచరుడుగా ఎదిగాడు .. తెలంగాణ సాయుధ పోరాట విరమణ అనంతరం కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ఉద్యమంలో అతివాద పేద ధోరణి వచ్చినప్పుడు ఆ పేద ధోరణినీ ఆసరా చేసుకొని నాడు కాంగ్రెస్ అరాచక శక్తులు అనేక గ్రామాల్లో బీభత్సకాండ సృష్టించింది.. ఆ కాలంలో చీదెళ్ల గ్రామం తో పాటు పక్కనే ఉన్న చెట్ల ముకుందపురం. కొక్కిరేణి.వెలిదండ.రంగాపురం గ్రామాల్లో కాంగ్రెస్ గుండాలు చీదేళ్ల గ్రామానికి చెందిన కన్మత రెడ్డి వెంకయ్య దొర (వెంకట్ రెడ్డి) నాయకత్వన గ్రామాలపై పడి ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ ఇండ్ల మీద పడి దోపిడీ దౌర్జన్యాల పాడేవారు. నరకాసురుని వధించినట్లు. 1968 మార్చి 22వ తేదీన వెంకటరెడ్డి హత్యకు గురయ్యాడు.. అనివార్యంగా కుట్రపూరితంగా కమ్యూనిస్టుల పైన హత్య నేరం కేసు 15 మంది. పై.కుట్ర కేసు 7 మంది పైన మోపబడింది.. ఆ కేసులో మరిపెల్లి వెంకయ్య ఒకరు ఆ కేసులో తన 28 ఏండ్ల వయసులోనే హుజూర్నగర్. నల్లగొండ జైల్లో. ఒక సంవత్సరం పాటు హైదరాబాద్ చంచలగూడా జైల్లో ఒక సంవత్సరం ఏడు నెలలు పాటు జైలు జీతం గడిపారు వీరితోపాటు ఇదే గ్రామానికి చెందిన. కన్మత్ రెడ్డి ధర్మారెడ్డి. నాగిరెడ్డి గోపాల్ రెడ్డి. జూలకంటి మట్టారెడ్డి. జూలకంటి గోపిరెడ్డి. గూడూపురి సైదులు. దేశ గాని గోపయ్య. మారోజు నరసయ్య. నేలమర్రి గ్రామానికి చెందిన రెబ్బ రామచంద్రయ్య. దొంతగాని పాపయ్య. గాజుల మల్కాపురానికి చెందిన కందుకూరి లక్ష్మారెడ్డి. జానకి రామ్ రెడ్డి. మేరే వెంకన్న. కిషన్ రావు తుమ్మల పెన్పహాడ్ కు చెందిన అలుగుబెల్లి వెంకట నరసింహారెడ్డి వీరందరూ.1970 అక్టోబర్ లో జైలు నుండి విడుదలయ్యారు వీరితోపాటు ఈ కేసులో ముఖ్య నాయకత్వం మైన మేదరమట్ల సీతారామయ్య. అందే నరసయ్య. ఉప్పల మట్టయ్య. రాచకొండ రంగయ్య. సుంకరి లక్ష్మీ నరసయ్య. ఎలమరెడ్డి గోపాల్ రెడ్డి. కాకి లక్ష్మారెడ్డి గార్లపై కుట్ర కేసులు మోపపడ్డాయి. అనంతరం సరైన సాక్షాధాలు లేక ఈ కేసు కొట్టేయబడింది అనంతరం మరి పెల్లి వెంకయ్య గ్రామంలో సిపిఎం రాజకీయాలో కీలకమైన పాత్ర పోషించారు. వెంకయ్యకు 1973లో తిరపమ్మతో వివాహం జరిగింది మర్రి పెల్లి వెంకయ్యకు తిరుపమ్మ చేదోడు వాదులుగా ఉండేది ఆయన భార్య తిరపమ్మ మహిళా సంఘం లో చురుకైన కార్యకర్తగా పనిచేసింది ఆయనకు ఐదుగురు కూతుళ్లు. ఒక కుమారుడు ఆరుగురు సంతానం తన పెద్ద కూతురుకు మల్లు స్వరాజ్యంగారి పేరు నామకరణం చేసుకున్నాడు తన కొడుకు పేరు కొండపల్లి సీతారామయ్య గారి పేరు నామకరణం చేసుకున్నాడు (కూతురు పేరు స్వరాజ్యం. కుమారుడు పేరు సీతారాములు) పార్టీలో విచ్చిన్నలు వచ్చినప్పుడు నికరంగా సిపిఎం పార్టీ వైపు నిలబడినాడు గత సంవత్సరం కాలంగా అనారోగ్యాన్ని గురై కదలలేని స్థితికి .. నెట్టబడ్డాడు నేటికీ ఎర్ర జెండా వారసుడుగా తాను పండుకునే మంచంలో తల కింద ఎర్రజెండాలు పెట్టుకొని కమ్యూనిస్టు రాజ్యం కోసం కలలుగానే వాడు ఈరోజు సాయంత్రం తుది శ్వాస విడిచారు. అలాంటి నాయకుల ఆశయా సాధన కోసం అట్లాగే తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకుపోదాం ఇవే ఆయనకు ఘనమైన శ్రద్ధాంజలి.



ములకలపల్లి రాములు
9490098338

గంజాయి, బెల్టు షాపు లను నిర్మూలించేందుకు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-మునుగోడు



యువత విద్య పరంగా ఎదగాల్సిన వయసులో గంజాయి, మద్యానికికి బానిసై వివిధ రకమైన తప్పిదాలకు పాల్పడుతూ నేరాలలో చిక్కుకుంటున్నారని చండూరు సిఐ ఏ వెంకట్ అన్నారు . శుక్రవారం మండల కేంద్రంలో యువతే మన దేశ భవిత అనే అంశంతో కాంగ్రెస్ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పోలీసు శాఖ , కాంగ్రెస్ మండల కమిటీ , అంబేద్కర్ యువజన సంఘం , గరుడ యూత్ సంఘం ,జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గంజాయి, బెల్ట్ షాపుల వల్ల కలిగే నష్టాలను కళాకారులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చండూరు సిఐ ఏ వెంకట్ , ముచ్చపోతల శ్రీనివాస్ మాట్లాడుతూమనిషి జీవన విధానం నుండి గంజాయి అనే ఒక భూతాన్ని శాశ్వతంగా నిర్మూలించాలని విద్యాపరంగా సమాజానికి యువత ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు .అనంతరం గరుడ యూత్ సంఘం వారు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులు సిఐ గారు ఎస్ఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలగోని సత్యం స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కత్తుల రవీందర్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, మునుగోడు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ,చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య , మాజీ సర్పంచ్ లు మిర్యాల వెంకన్న , జాల వెంకన్న, పాలకూరి యాదయ్య, జక్కల శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నీరుడు రాజారాం ,పెరుమాండ్ల ప్రణయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి నాగరాజు, బీసం విజయ్, పందుల అశోక్, గరుడ యూత్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

శాసనసభ సభ్యులు మందుల సామేల్

నవతెలంగాణ-నూతనకల్



ప్రజలు ఆధ్యాత్మిక, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆయనమాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తోణుకునూరి సైదులు గౌడ్ నాయకులు,, పాల్వాయి నాగరాజు బొడ్డుపల్లి అంజయ్య చురుకంటి చంద్రారెడ్డి , జట్టంగి గణేష్ బండారు లింగారెడ్డి, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి గురుకులాల నూతన టైం టేబుల్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకులాల ఉమ్మడి టైం టేబుల్ ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి, విద్యార్థులపై మానసిక ఒత్తిడి కలిగించేలా ఉందని వెంటనే ఈ టైం టేబుల్ ఉపసంహరించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల్ల వెంకటేశం డిమాండ్ చేశారు. శుక్రవారం నకిరేకల్ టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ గురుకుల పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లలో మహిళల సీనియార్టీని కామెంట్ ఉమెన్ సీనియార్టీ లిస్టు ద్వారా నియామకాలు జరపాలన్నారు. జీవో 317 ప్రకారం జోనల్ కేటాయింపులో సీనియార్టీ లోపాలు, ఎస్సీ, ఎస్టీ కేటాయింపులో జరిగిన లోపాలు సవరించాలన్నారు. నూతన ఉద్యోగులు రావడం వల్ల కలెక్టర్ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా, ఒప్పంద ప్రాతిపదికన నియమితులై గత 15 సంవత్సరాలుగా జనరల్ సొసైటీలో ఉంటూ మైనార్టీ సొసైటీలో పనిచేస్తున్న ఉర్దూ టీచర్లు, హిందీ టీచర్లు ఉద్యోగ భద్రత కోల్పోతున్న వారిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా గుర్తిస్తూ ఆయా స్థానాల్లో కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహమూర్తి, కే. శ్రీనివాస్, బి.మధు, నాయకులు బొజ్జ వేణుగోపాల్, లింగాల నగేష్, పి.రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస చారి, జయసాగర్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-డిండి



తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం కమ్యూనిస్టుల పోరాటం చరిత్ర పుటల్లో లికించబడిన సువర్ణ అధ్యాయమని, తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట 76వ, వార్షికోత్సవాలు డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన బొడ్డుపల్లి రామశర్మ స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. అక్కడి నుండి మొదలై దాసరి నెమిలిపూర్, ఖానాపూర్, టి. గౌరారం, కామేపల్లి, ఎర్రరాం, కే. గౌరారం, గోనబోయినపల్లి, బొగ్గులదోన, కాల్య తండా, డిండి, గోనకోల్, చెరకుపల్లి, తౌక్లపూర్, వీరబోయినపల్లి, రహమంతాపూర్, సింగరాజుపల్లి, వావిలికోల్, ఎర్రగుంటపల్లి గ్రామాల్లో అమరుల స్తూపాలకు పూలమాల వేస్తూ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్నికమ్యూనిస్టుల చరిత్రను రూపుమాపాలని, బీజేపీ హిందు ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని ప్రజలు తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చి రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, లక్ష్మి నారాయణ, సీపీఐ మండల కార్యదర్శులు శ్రీరామదాసు కనకాచారి, దేపా సుదర్శన్ రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, నాయకులు నూనె రామస్వామి పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో..
భవనం పైనుంచి పడిన విద్యార్థిని

- విద్యార్థినికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మద్దిరాల

ఆత్మహత్య యత్నమా, ప్రమాదవశత్తా? ఉపాధ్యాయుల వేధింపులే కారణమా? మండలకేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థి పాఠశాల భవనం పైనుంచి కింద పడి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం ఉగ్గం పల్లి గ్రామానికి చెందిన భీసు మురళీ కూతురు గీపిక మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నది. శుక్రవారం తెల్లవారు జామున పాఠశాల భవనం పైనుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచి చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తండ్రి మురళీ ఇది ఉపాధ్యాయుల వేధింపుల కారణమని ఆరోపించారు. ఉపాధ్యాయుల వేధింపుల కారణంగానే భవనం పైనుంచి పడిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు జరిగిన సంఘటనను గోప్యంగా ఉంచడం పలు అనుమాలాకు దారి తీస్తుందని పలువురు అంటున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-చండూరు

పిల్లలు ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. పోషణ మాసం సందర్భంగా శుక్రవారం ఐసీడీఎస్ స్థానిక జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో పిల్లలు ఆరోగ్యం పోషకాహారం అనే అంశం పై వివరించారు. పోషక ఆహారంలో ప్రతి గర్భిణి బాలింత , చిన్నపిల్లలు పోషక విలువలను ఆకుకూరలు, గుడ్లు, పాలు,రాగులు, జొన్నలు ప్రతినిత్యం ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ క్యాలరీల శక్తినిచ్చే ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం, అంగన్వాడి టీచర్లు కేదారి, రాపోలు సునీత, జగదీశ్వరి, అస్మా బేగం, ఏఎన్ఎంలు మంగమ్మ, సౌజన్య, మెహబూబీ, తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-చిట్యాల

ఇప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల చిన్నారుల వరకు తప్పనిసరిగా రక్తహీన పరీక్షలు చేయించుకోవాలని వైద్య అధికారులు సత్య నరేష్ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల సర్వేలో ఉన్న చిన్నారులకు వైద్యపరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగే విద్యార్థులకు మంచి పోషక విలువల తో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకట రమణమ్మ, అంగన్వాడీలు దాడి అరుణ, డి జ్యోతి, బూరుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు పోషక విలువ గల ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత తెలిపారు.శుక్రవారం మండలంలోని ఆరెగూడెం గ్రామ పరిధిలోగల అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఆహారాల పై ఆమె అవగాహన కల్పించారు. రక్తహీనత లోపం లేకుండా ఉండాలంటే మహిళలు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఇస్లావత్ శారద, చంద్రకళ, నవనీత, కవిత, ఎం జ్యోతి, ముత్తమ్మ, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు తగిన పోషకాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గర్భిణీలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ సిడిపిఓ మమత అన్నారు మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని,సీతారాంపురం సెక్టార్ ఆధ్వర్యంలో వాసవి భవన్ హాల్లో " పోషణ మాసం,"సామూహిక సీమంతాలు "కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ లు తగిన పౌష్టిహారం తీసుకోవాలని, బిడ్డ కడుపులో పడినప్పటి నుండి 2 సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన 1000 రోజుల సంరక్షణ ను వివరించారు. గర్భిణీ లు మంచి పోషకాహారం తీసుకొని, తగిన హెల్త్ చెకప్స్ చేయించుకోవాలని తెలిపారు. అనంతరం 15 మంది గర్భిణీ లకు సీమంతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ నాగలక్ష్మి 42 వ వార్డ్ కౌన్సిలర్ -సత్యవేణి -శ్రీనివాస్ సూపర్వైజ ర్లు సిహెచ్. పద్మ, లీలా కుమారి, సుశీల, నజీమా బేగం, ఎస్. రాధిక, ఆర్ వాణి, హేమా దేవి.కవిత, సీతారాంపురం సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ విజయ, నజీమా, గౌస్య తదితరులు లబ్దిదారులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన కౌన్సిలర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ్ అమిత్ మాలెంపాటిని శుక్రవారం పట్టణంలోని 35 వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. గాంధీనగర్ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, రైస్ మిల్లుల నుంచి వస్తున్న దుమ్ము ధూళి వ్యర్థలను నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించి సబ్ కలెక్టర్ సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటానని అన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గూడపూరి శ్రీనివాస్, మంద శీను, దైద శివమణి, నాగరాజు, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోపిశెట్టి నిరంజన్ ను, బీసీ కమిషన్ సభ్యులుగా నియమితులైన తిరుమలగిరి సురేందర్ ను కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన బీసీకమిషన్ త్వరితగతిన కులగణనకు రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా పద్మ

నవతెలంగాణ-చిలుకూరు

చిలుకూరు మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా గన్న పద్మని నియామకం చేసినట్టు ఆ సంఘం సీఈవో చెలివేరు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘంలో గన్న పద్మ కి పదవి బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన చైర్మన్ అలస కాని జనార్దన్ కొన్ని అనివార్య కారణాల వలన అమెరికా వెళ్తున్నందున వయసు చైర్మన్గా ఉన్న గన్నపద్మ నీ తాత్కాలిక చైర్మన్గా నియమించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కొండ సోమయ్య కస్తూరి సైదులు బెల్లంకొండ సైదులు కొడారు రాంబాబు గన్న అశోకు కార్యాలయ సిబ్బంది గండేల పుల్లయ్య పాల్గొన్నారు.

నోటీసు బోర్డుల పై ముసాయిదా ఓటర్ల జాబితా

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల కొరకు పెద్దవూర పాత 26 పంచాయతీలతో పాటు మరో కొత్త పంచాయతీలు సంగారం, పుల్యా తండ పంచాయతీలు మొత్తం 28గ్రామ పంచాయతీల యొక్క వార్డులవారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను మండల కేంద్రం లోని పంచాయతీ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నోటీసు బోర్డులపై ఉంచామని ఎంపీడీఓ ఉమాదేవి శుక్రవారం విలేకరులతో తెలిపారు. ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయితీగాని,వార్డుల వారీ ఓటర్ల జాబితా విషయంలో ఏవైనా అభ్యంతరములు ఉన్నయెడల రాష్ట్రఎన్నికల సంఘం వారి నోటిఫికేషనులో తెలిపిన విధంగా ఈ నెల 14వ తేదీనుంచి 21 తేదీ వరకు పెద్దవూర మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తమ అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరారు.

పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చిన్నతుమ్మలగూడెం గ్రామ మాజీ ఎంపీటీసీ ఉండ్రా భాగ్యమ్మ-లింగారెడ్డి మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన కమ్మలపల్లి నరేష్ ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధిలోని చిప్పలపల్లి గ్రామనికి చెందిన బత్తిని నర్సింహ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండసాగర్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భరత్, దాసరిరాజు, పుల్లెంల అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బైక్ దొంగ అరెస్టు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అంతర్రాష్ట్ర బైక్ దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. ఈనెల మూడవ, నాలుగవ తేదీన కొండమల్లేపల్లి పట్టణంలోని రాత్రి సమయంలో ఇంటిముందు పార్కింగ్ చేసినటువంటి రెండు పల్సర్ బైక్‌లను చోరీ గురైనట్లు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్నారు. ఎస్ఐ రామ్మూర్తి, ఐడి పార్టీ సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు ఆధారంగా శుక్రవారం మండల పరిధిలోని పెళ్లిపాకుల ఎక్స్ రోడ్ వద్ద మాచర్ల నుండి వచ్చి బైక్లను చోరీ చేసిన నిందితున్ని పట్టుకున్నారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన రెండు పల్సర్ బైక్లను స్వాధీనం పరుచుకొని, రిమాండ్ తరలించినట్టు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేదించి నిందితుని పట్టుకున్న సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తిని, ఐడి పాటి సిబ్బందిని దేవరకొండ డీఎస్పి గిరిబాబు, సీఐ ధనుంజయ గౌడ్‌లు అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో గురువారం కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ వెళ్లడం, పార్టీ శ్రేణుల మధ్య తోపులాట, ఘర్షణ వాతావరణంతో పాటు సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్, ఎమ్మెల్యేల అరెస్ట్‌లకు నిరసనగా హైదరాబాద్ వెళ్ళేందుకు గులాబీ శ్రేణులు సిద్ధమవుతున్నారనే సమాచారంపై ఎస్ఐ పెరిక రవిందర్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది మురళీధర్ రెడ్డి, ప్రవీణ్ గురువారం రాత్రి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, అనంతారం పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు యల్లంల జగన్, మీసాల లింగయ్య, ఒగ్గు గోపి, మామిడి సతీష్ లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై, ఆయన ఇంటిపై దాడిచేసి దౌర్జన్యం చేయడంపై, హరీష్ రావు, ఎమ్మెల్యేల అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.



అక్రమ ధ్రువీకరణ పత్రాలతో చేసిన డాక్యుమెంట్లను రద్దు పరచాలి

- రైతు సేవా సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అక్రమ ధృవీకరణ పత్రాలతో చేసిన డాక్యుమెంట్లను రద్దుపరిచి, లేఅవుట్లో గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని చందూరు రైతు సేవా సంఘం డైరెక్టర్ కట్టా బిక్షం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఓ పంచాయతీ అధికారి కొంతమంది నుండి లంచం తీసుకొని పాత గ్రామపంచాయతీ రికార్డులలో నమోదు లేకుండా జీపి నెంబర్ 38/2015 ను, జీపి నెంబర్ 39 / 2015 ను గత 22 మే 2015 న, జీపి నెంబర్ 41/2015 ను 28 మే 2015న, జీపి నెంబర్ 40/2015 ను 22 మే 2015న లే అవుట్లోని ఖాళీస్థలాలకు జారీ చేశారని పేర్కొన్నారు.ఈ అక్రమ ధృవీకరణ పత్రాలను ఆధారం చేసుకొని డాక్యుమెంట్ నెంబర్లు 56/2024, 54/2024, 55/2024, 65/2024 ద్వారా పట్టా మార్పులు చేయించుకున్నారని ఆరోపించారు. ఈ తప్పుడు పత్రాల విషయంలో జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ నెం. 516/2024-03 (పి టి ఎస్), 12 జులై 2024 నాడు గ్రేడ్ 4 గ్రామపంచాయతీ సెక్రెటరీ నీ సస్పెన్షన్ చేశారని తెలిపారు. అంతేకాకుండా డాక్యుమెంట్లను హెల్డ్ లో పెట్టారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తప్పుడు ధృవ కరణ పత్రాలతో నమోదు చేసిన డాక్యుమెంట్ లను రద్దు పరచి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.

ఎరువుల దుకాణదారులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని రైతు వేదిక నందు శుక్రవారం మండల పరిధిలోని ఫెర్టిలైజర్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ దేవసింగ్ మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు యూరియాను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ,పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా యూరియా ఎరువుల విక్రయాలు ఈ పాస్ ద్వారా మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరాం కుమార్, వేణుగోపాల్, శిరీష, పార్వతి, ఫెర్టిలైజర్ షాపుల అధ్యక్షులు మేల రాంబాబు, శ్రీనివాస్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని సన్నిధిలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును ముమ్మరం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని బీజేపీ జిల్లా నాయకులు నకిరేకంటి మొగులయ్య కోరారు. శుక్రవారం మండలంలోని తాటికల్ గ్రామంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి ,మండల అధ్యక్షులు యానాల శ్రీనివాసరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గునుగుంట్ల సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీను ,మండల ప్రధాన కార్యదర్శి చనగాని రాములు, నాయకులు బండమీది శ్రీకాంత్, ఉప్పల నాగరాజు, దుదిమెట్ల లింగన్న, అమర్నాథ్ ,తదితరులు పాల్గొన్నారు.

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు పడిన గండిని పూడ్చాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ముక్త్యాల బ్రాంచి కెనాల్14వ కిలోమీటర్ వద్ద పడిన గండిని వెంటనే పూడ్చాలని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం మాఆర్ఎస్ నాయకులతో కలిసి గండిబడిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాలువకు గండిబడి 15 రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు గండిని పూడ్చకపోవడం వల్ల నీటి విడుదల జరగటం లేదన్నారు. ఫలితంగా కాల్వ కింద నాట్లు పెట్టిన పొలాలు ఎండిపోతున్నాయన్నారు ప్రభుత్వం ఎన్ఎస్‌పి అధికారులు వెంటనే స్పందించి ఎంబిసికి చిలుకూరు రెవెన్యూ పరిధిలో పడిన గండిని పూడ్చి తక్షణమే కాలువకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి సారెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి కీత జయమ్మ దనమూర్తి షేక్ అలీ గువ్వల వీరయ్య నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు వీరబాబు వీరమల్ల సుందరయ్య పరుశురాం కృష్ణమోహన్ నరసింహారావు కీతా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు మద్యాన్ని అమ్ముతున్న వైన్స్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మునుగోడు ఎస్సై చందా వెంకటేశ్వర్లుకి స్థానిక పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు బందు చేయాలని తగిన ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వైన్స్ షాపు యాజమాన్యాలు బెల్ట్ షాప్ నిర్వాహకులతో కుమ్మక్కయి గ్రామాల్లో ఇంకా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, వీటిని అరికట్టాలంటే బెల్టు షాపులకు మందును అమ్ముతున్న వైన్స్ షాపులను గుర్తించి వాటి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ,అలాగే వైన్స్ షాపుల ముందు ఎలాంటి సీసీ టీవీ పర్యవేక్షణ ఉండటం లేదని, ఉన్న కూడా ఏదో నామమాత్రంగా పెట్టారని అన్నారు,. మండల కేంద్రంలో వైన్స్ షాప్ ల వల్ల ట్రాఫిక్ కి అంతరాయం జరుగుతుందని, పాఠశాలల దగ్గర్లో వైన్సులు నిర్వహించడం వల్ల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు యాట రాజు, నాయకులు చికూరి బిక్షం, మహేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

క్రేడాస్ ఫార్మసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- మేనేజర్ మాధవరావు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన మందులను అందిస్తున్న క్రేడాస్ ఫార్మసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్రేడాస్ ఫార్మసీ వేర్ హౌజ్ మేనేజర్ మాధవరావు అన్నారు. శుక్రవారం స్థానిక మధు ట్రావెల్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రేడాస్ ఫార్మసీ రెండో బ్రాంచ్ ను పాస్టర్ బొజ్జ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభింపజేసిన తర్వాత ఆయన మాట్లాడారు. క్రేడాస్ ఫార్మసీ ఎండి శ్రీధర్ సారథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన మెడిసిన్ లను అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ బ్రాంచ్ ఎనిమిదో బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. నిర్వాహకులు బొడ్డ రాజేశ్వరి రామకృష్ణ మాట్లాడుతూ క్రేడాస్ ఫార్మసీ అన్ని రకాల మందులను ప్రజలకు రాయితీ ధరలతో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జనరిక్ మెడిసిన్ లో 20% రాయితీ జనరిక్ లో 50%, జనరల్ మెడిసిన్‌లో 5% రాయితీని అందించడంతో పాటు ఫ్రీ హోమ్ డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రేడాస్ ఫార్మసీ బ్రాంచ్ లను జిల్లా లో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. తమ వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రేడాస్ ఫార్మసీ సీఈవో బాలాజీ, ఫార్మా సిస్ట్ శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ కమిటీని ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కోసం వేసిన ఉత్తమ్ కమిటీని ఉపసంహరించుకోవాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారంనల్లగొండ స్థానిక జిల్లా పరిషత్ విశ్రాంతిభవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలి. కమిటి లో మాల మంత్రి ఎందుకు లేడు మంత్రుల కమిటి లోనే మాలలకు అన్యాయం జరిగిందని న్యాయమూర్తి తో కమిషన్ వేయాలన్నారు. తెలంగాణ లో మాదిగల కంటే మాల, మాల ఉప కులాల జనాభా ఎక్కువ మొండిగా వ్యవహరిస్తే రేవంత్ రెడ్డికి చంద్రబాబు గతే పడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, సీనియర్ నాయకులు తల్ల మల్ల యాదగిరి,గండ మల్ల విగ్నేష్, తెలగ మల్ల రవీందర్, గండమల్ల శీను, మాదరి మధు, ఎన్నమల్ల పురుషోత్తం ,తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-సూర్యాపేట

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని 27వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక 27వ వార్డు సెక్టార్ అంగన్వాడి సెంటర్లో రక్తహీనత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణీలు బాలింతలు రక్తహీనతకు గురికాకుండా బలమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని ఈ అంగన్వాడీల ద్వారా పిల్లల ఎదుగుదల పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు పద్మ, శారద, సునీత, సావిత్రి ,జ్యోతి, గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన మన్నెం నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తుంగతుర్తిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామార్శించారు. క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర రావు గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న సీనియర్ నాయకులు పిట్టల జానయ్య, నెల్లుట్ల చంద్రయ్య, నెల్లుట్ల మల్లయ్య, బంటు సంతు, గాజుల నర్సయ్య బొమ్మకంటి రాంబాబు, బొమ్మకంటి లింగయ్య, బొమ్మకంటి విజయ్ ,సంకి పాంచి , వసం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .

పరుగు పందెంలో మేడి అనూషకు ప్రథమ స్థానం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ 60 మీటర్ల పరుగు పందెంలో ఆత్మకూరు మండలానికి చెందిన మేడి అనూష ప్రథమ స్థానంలో ఎంపికయింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ లో జరిగిన సబ్ జూనియర్ అండర్ 16 బాలికల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో 60 మీటర్ల పరుగు పందెంలో అనుష విజయం సాధించింది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. రంగారెడ్డి జిల్లా స్థాయిలో ఎంపికైన అనూష సెప్టెంబర్ 19,20,21తేదీలలో హైదరాబాద్ 10 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొననున్నది. అనూష ఎంపిక పట్ల పలువురు అభినదించారు.

'నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపు కోవాలి'

నవతెలంగాణ-మునగాల

గణేష్ నిమజ్జనాన్ని భక్తులు ప్రశాంతగా జరుపుకోవాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం గణేష్ వేడుకలను దృష్టిలో వుంచుకుని మండలంలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిమజ్జనాన్ని ప్రశాంత వాతా వరణంలో నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఎన్ఎస్పీ కెనాల్లో వాటర్ లేనందున తమ తమ గ్రామాల్లో చెరువులో నిమజ్జనం చేసుకునే విధంగా చూడాలన్నారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలు కిందికి ఉన్నా కూడా విద్యుత్ శాఖ వారు సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడా లని ఆదేశించారు. ఏలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ వికాస్, ఏఈ పంచాయ తీ రాజ్ వసంత, రేపాల వి ఏ ఎస్ మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నార పరాజు రామారావు, పాల్గొన్నారు.

చివ్వేంల : విఘ్నాలు తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా కరుణించాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం అన్నారు. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని స్థానిక 22వ వార్డులో ఈరోజు మహిళలకు కమిటీ సభ్యులు కుంకుమ పూజా కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి సతీమణి మామిళ్ళ పావని పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోట మధు ఉత్సవ కమిటీ సభ్యులు గుండు శ్రీనివాసరావు శ్రీరాం రవికుమార్ వంశీకృష్ణ, చలిగంటి లక్ష్మణ్ స్వామి లక్ష్మయ్య యాదవ్ గౌతమ్ రాచకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

శ్రీశైలం జలాశయం నుండి 61,510 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు 2గేట్లను 5అడుగుల మేర ఎత్తి 16,180క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 311.7462 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,988 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 10275 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 3667 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు.రిజర్వాయర్ నుండి మొత్తం 61,510 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన

- పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా
- మహిళలను అన్ని రంగాలలో ముందు నిలపడమే లక్ష్యం
- స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం
- కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 99 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన 99 కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని కక్కిరేణి గ్రామంలో సీఐడీసీ, టిబిఓసిడబ్ల్యూడబ్ల్యూబి ఆధ్వర్యంలో 90 రోజులు కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఎమ్మెల్యే వేముల వీరేశం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కక్కిరేణి, ఇస్కిల్ల గ్రామాలలో నెలకొల్పిన గణేష్ మండపాల వద్ద గణేష్ ప్రత్యేక పూజలు చేశారు. రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కల్యాణ లక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా నిలుస్తుందన్నారు. మహిళలను అన్ని రకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో, భూక్య యాకూబ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, ఎండి జమీరోద్దీన్, గుత్తా నరసింహారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాటిపాముల శేఖర్, పల్లపు రాములు, మాడురి జ్యోతి రామచంద్రరావు, రామిణి రమేష్, బత్తుల కృష్ణ గౌడ్, జేల్లా వెంకటేష్, పెద్దగోని వెంకటేష్, నవీన్ కుమార్, ఎండి అక్రమ్, తదితరులున్నారు.

అరెస్టు చేసి దాడులు చేయడం హేయమైన చర్య

బీఆర్ఎస్ జిల్లానాయకులు దావల వీరప్రసాద్ యాదవ్

నవతెలంగాణ-అర్వపల్లి

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరెకేపుడి గాంధీ, ఆయన అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు,మాజీ జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు.ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై దాడులు చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు,నిర్బంధాలు ఎదుర్కున్న గులాబీ సైనికులు మీ దాడులకు బయపడరని అన్నారు.కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిచేసిన వ్యక్తులపై హత్యా యత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి కోరుతూ పోలీసు కమిషనర్ కార్యాలయంలో శాంతియుత నిరసన చేపట్టిన మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును ఖండించారు. పాలనను గాలికి వదిలి, హైడ్రా పేరుతో హడావిడి చేస్తున్నారని మండి పడ్డారు.రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో రోజు విద్యార్థులు చనిపోతున్న పట్టించు కోవడం లేదని విమర్శించారు.

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో నేటి తరానికి తెలిసేలా ఆ వారసత్వాన్ని కొనసాగిద్దామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట నుండి కడవెండికి ఎర్ర జెండాలతో మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావుపూలే విగ్రహం వద్ద షేక్ బంధగి చిత్ర పటానికి పూలమాల వేసి అమర వీరులకు జోహార్లు అర్పించి మోటార్ బైక్ ర్యాలీగా బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేటి పాలకులు వక్రీకరిస్తూ తప్పుడు పద్ధతుల్లో తెలంగాణ పోరాటాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు



రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, నాయకులు కరుణాకర్,మహేష్, సంతోషి, రేణుక పాల్గొన్నారు.

నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-కోదాడటౌన్

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ మాట్లాడుతూ కళాశాలలో చదువులతోపాటు కరికులం కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థిని మర్రి వెంకట రమణ, ప్రభుత్వ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ మరియు కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్‌లో ఉన్నతాధికారిగా ఎంపిక అయిన సందర్భంగా కళాశాల చైర్మన్ అభినందనలు తెలిపి ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో కృష్ణారావు,హెచ్ ఓడీ లు ఎన్ రమేష్,నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, ఎజాజ్ పాల్గొన్నారు.

ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో శుక్రవారం కంప్యూటర్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల దేవి హాజరై మాట్లాడారు. రఘునాథపురం గ్రామం మండలంలో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్నందున నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదవకాశాన్ని గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు . శిక్షణ కేంద్రాన్ని జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ ప్రారంభించారు. ఉచిత కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌ను రఘునాథపురంలో ప్రారంభించినందుకు ఆరుట్ల ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలను గ్రామ పెద్దలు యువతీ యువకులు తెలియజేసి శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, పల్లె సంతోష్ గౌడ్, కటకం వెంకటేష్, చెన్న నర్సింగరావు, కటకం స్వామి గ్రామంలోని యువతీ యువకులు పాల్గొన్నారు.